


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

పేజీలు 15


## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి , తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, టీటీడీ CV&SO మురళీకృష్ణ మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 4 వేల మంది పోలీసులతో బ్రహ్మోత్సవాలకు భద్రత. 4 వేల సిసి కెమరాలతో నిరంతరం నిఘా, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ, ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు పోలీసు శాఖ కృషి చేస్తుంది. గరుడ సేవ రద్దీని దృష్టిలో ఉంచుకొని పగడ్బందీగా ఏర్పాట్లు. తిరుమలతో పాటు తిరుపతిలో పార్కింగ్ స్థలాలు పెంపు. తిరుపతిలో ఐదు ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసాం.

మిగతా 8లో..








## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్


### - వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండలం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతంలో నిర్మాణ పనులు జరుగుతున్న 50 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించారు. అనంతరం సామాజిక కేంద్రంలో వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి గైర్హాజరైన వైద్యుల వివరాలు సేకరించి వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇన్ పేషంట్ ,ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్లను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల పనితీరు బాగుందా అని వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తర్వాత మందుల స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి రిజిస్టర్ ప్రకారం మందులు స్టాక్ నిల్వలు ఉన్నాయా లేవా అని సరిచూశారు. అలాగే ఆస్పత్రిలో ఎక్సరే రూమ్, స్టోర్ రూమ్లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులందరూ, సిబ్బంది సమయపాలన పాటించాలని గైర్హాజరైనటువంటి వైద్యులపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళి, స్టాఫ్ నర్స్ ప్రభ, ఇర్షాద్ భాయ్, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెలవెలపోతున్న ఉల్లి విక్రయ కేంద్రం

### - అధికారుల సమాచార లోపం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వం ఎర్రగడ్డల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే అధికారుల సమాచార లోపంతో విక్రయ కేంద్రాల్లో కొనుగోలు లేక వెలవెల పోతున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి.

మిగతా 2లో..



## రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ!


జిల్లాలోని రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు.

వివరాలు 2లో

## అరబిందో పరిశ్రమలో అగ్నిప్రమాదం

### అగ్ని ప్రమాదంపై గోప్యంగా వ్యవహరిస్తున్న పరిశ్రమ యాజమాన్యం

8లో..



పరిశ్రమ లోపల మంటలు వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం

సుమారు నాలుగు ఫైర్ ఇంజన్లతో పరిశ్రమ లోపల మంటలను అదుపు చేస్తున్న వైనం

- మీడియాను లోపలకు అనుమతించకపోవడంతో పలు అనుమానాలు

# రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ



చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్: జిల్లాలోని రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక సచివాలయం సమీపంలోని రైతు సేవా కేంద్రంలో ఆయన యూరియా పంపిణీ చేపట్టారు. మండలంలోని 12 రైతు సేవా కేంద్రాల్లో 1470 యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు వివరించారు. చౌడేపల్లి, చారాల రైతు సేవా కేంద్రాల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో 125 క్లస్టర్ల లోని 329 రైతు సేవ కేంద్రాలలో 20400 బస్తాలను పంపిణీ చేయడం అయినదని తెలిపారు. ఈనెల 8న 328 రైతు సేవ కేంద్రాలలో45000 బస్తాలను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. గతంలో 45 వేల హెక్టార్లు పంటకు దాదాపు 14 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడమైనది. ప్రస్తుతము దాదాపు 22 వేల హెక్టార్లకు ఇప్పటికే 13 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసామన్నారు. ప్రస్తుతము జిల్లాకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు. నాలుగవ తరం ఎరువులైన నానో యూరియా 500 మిల్లీలీటర్లు ఒక యూరియా బస్తాకు సమానమని దీని ధర రూ. 225లు మాత్రమే అని తెలిపి ఎరువుల దుకాణాల్లో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నదని దీనిని వాడడం వలన భూమి నీటి కాలుష్యం నివారించడంతోపాటు సత్రజని మొక్కలు సమర్థవంతంగా ఉపయోగించు కుంటాయని తెలిపారు. రైతులు కొత్తతరం ఎరువులకు అలవాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్, వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ ,ఏఈఓ శివ శంకర్ సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం

గూడూరు, మేజర్‌న్యూస్ గూడూరు మండల పరిధిలోని గాంధీనగర్ సెక్టార్ నందు "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాన్ని సి.డి.పి.ఓ ఎస్.కె.మహబూబి ప్రారంభోత్సవం చేశారు. గురువారం కార్యక్రమం ప్రారంభం అనంతరం ఆమె మాట్లాడుతూ "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాలు ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ వరకూ ప్రతి అంగన్వాడి సెక్టార్ కేంద్రాల్లో నిర్వహించ బడ తాయని ఆమె తెలియజేశారు. సమగ్ర పోషణ బలమైన అడుగని, గర్భిణీలకు బాలింతలకు పసులకు గ్రామాలలోని యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.సి.డి. పి.ఓ. శారద, సూపర్వైజర్ స్వరూప రాణి, అంగన్వాడి టీచర్లు జి. సుబ్బమ్మ, పి.వాణి,కె.మల్లీశ్వరి మరియు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొమ్మనేటూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ వరప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ అరుణ అంగన్‌వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : కళ్యాణ్ భరత్



చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్: చలో మెడికల్ కళాశాలలు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆదేశాల మేరకు అదేవిధంగా విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా సూచనతో చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి లో నిర్వహించబడున్నారు . కావున విద్యార్థి, యువజన విభాగ నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 12వ పిఆర్సీని వెంటనే అమలు చేయాలి



గూడూరు, మేజర్‌న్యూస్ 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని – మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం పురపాలక సంఘం కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో జిల్లా అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు భూలోక రమేష్, ఎ శాంతి వర్ధన్, కె. పద్మమ్మ కె నారాయణమ్మ సి.ఐ.టి.యు నాయకులు జోగి. శివకుమార్, బి.వి.రమణయ్య గండికోట మధు, అడపాల ప్రసాద్ ఎంబేటి చంద్రయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా విజయ భాస్కర్ రావు బాధ్యతలు



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా ఆచార్య ఎస్ విజయభాస్కరరావు బాధ్యతలు చేపట్టారు. భౌతికశాస్త్ర విభాగం ఇన్చార్జిగా ఉన్న ఆయన విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇన్చార్జి వీసీగా ఏడాది కొనసాగారు. వీసీ శాస్వత పోస్టులు ఇవ్వకపోవడంతో ఎస్వీయూ మాతృసంస్థకు తిరిగి వచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా నియమించడంతో గురువారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రొఫెసర్లు, వీసీలు, రిజిస్ట్రార్లు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెలవెలపోతున్న ఉల్లి విక్రయ కేంద్రం

మొదటిపేజీ తరువాయి

తిరుపతి జిల్లా చంద్రగిరి మార్కెట్ యార్డుకు 45 కేజీల ఎర్రగడ్డలు బ్యాగులు 145 బ్యాగులను సరఫరా చేశారు. కేజీ 10 వంతెన విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. అయితే చంద్రగిరి మార్కెట్ యార్డులో ఉల్లి విక్రయ కేంద్రంను ఏర్పాటు చేశారు. అయితే ప్రజలకు ఎటువంటి సమాచారం లేదు. రెండు రోజులుగా విక్రయిస్తున్నట్లుగా అధికారులు ఎటువంటి ప్రకటన కూడా చేయలేదు. దీంతో ప్రజలకు సమాచారం లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు రాలేకపోతున్నారు. మార్కెట్ యార్డ్ లో ఉల్లి విక్రయ కేంద్రాలు కొనుగోలు దారులు లేక వెలవెల పోతున్నారు. దీనిపై విక్రయ కేంద్రంలో అందుబాటులో ఉన్న యాడ్ అసిస్టెంట్ మురళిని వివరణ కోరగా, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జానకిరామ్ ఆదేశాల మేరకు ఎర్రగడ్డలు వికరిస్తున్నారని చెప్పారు. కుళ్ళిపోయిన గడ్డలను పక్కకు తీసి వేస్తున్నామని తెలిపారు. మార్కెట్ యార్డ్ కు 145 బ్యాగుల ఎర్రగడ్డలు రావడం జరిగిందని ఆయన చెప్పారు. రెండురోజులుగా విక్రయిస్తున్నామని పేర్కొన్నారు.

## సెట్విన్ సీఈఓగా డాక్టర్ పి యశ్వంత్

### - విద్యార్థి సంఘాల నేతలు ఘన సన్మానం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా సెట్విన్ సీఈఓ గా డాక్టర్ పి.యశ్వంత్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు విలేజ్ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి యశ్వంత్ బదిలీపై సెట్విన్ సీఈఓగా వచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన తిరుపతిలోని సెట్విన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. విద్యార్థి సంఘాల నేతలు ఘన సన్మానం ఉమ్మడి చిత్తూరు జిల్లా సెట్విన్ సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పి యశ్వంత్ ను గురువారం విద్యార్థి సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వెటర్నరీ డాక్టర్ గా సేవలు అందించిన డాక్టర్ యశ్వంత్ సెట్విన్ సీఈవో గా రావడం వెటర్నరీ వృత్తికి గర్వకారణమని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని యువత, మహిళలు అందరూ సెట్విన్ కార్యక్రమాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ పి యశ్వంత్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు, రాయలసీమ అధ్యక్షులు విజయ్ ఉత్తరాది, జై భారత్ నేషనల్ పార్టీ రాయలసీమ అధ్యక్షులు భార్గవ్ సాయి, వెటర్నరీ యూనివర్సిటీ ఇంచార్జ్ డాన్ ఎజ్రా, పవన్ కుమార్, వెంకటేష్ గౌడ్, విద్యార్థులు ఉన్నారు.

## ఆటో నగర్ ఏర్పాటు చేయాలని వినతి



కుప్పం,మేజర్ న్యూస్: ఆటో నగర్ నిర్మాణంనకు, సహకరించి, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలని ఇటీవల ఏపీఐఐసి డైరెక్టర్ గా నియమితులైన ప్రేమ్ కుమార్ కి, కడా మెంబర్ రాజ్ కుమార్‌తో పాటు కలిసి కార్మిక సంఘాల నాయకులు, వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ అధ్యక్షులు శివకుమార్, నాయకులు రమణ,హరి యాదవ్, ఇస్మాయిల్, అబ్దుల్ మునాఫ్,శివ మొదలైనవారు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ప్రధానిమోడీ పాలన ఆదర్శం



గూడూరు, మేజర్‌న్యూస్ ప్రపంచ దేశాలు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనను ఆదర్శంగా తీసుకుంటున్నారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దల నరేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు దయాకర్, ఉపాధ్యక్షులు గుంజి శ్రీనివాసులు , ఐ సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రవీంద్రలతోపాటు75 మంది విద్యార్థులు, యువత రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరానికి సహకరించిన గూడూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, వైద్యులు సిబ్బందికి బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మహిళా నాయకురాలు బిందు రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు యువత స్వచ్ఛందంగా వచ్చి సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం చేయడం ఎంతో అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్ డెండెంట్ షరీనా, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మీనారాయణ, హాస్పిటల్స్ సిబ్బంది మౌలాలి, నగర ఉపాధ్యక్షులు గుంజి శ్రీనివాసరావు, ఐ సురేష్ బాబు, గుమ్మడి శ్రీనివాస్ యాదవ్. నీలి ధనుంజయ.నగర ప్రధాన కార్యదర్శులు పరుచూరి బాలకృష్ణ గౌడ్, ఎం రవీంద్రబాబు. కటికాల సురేష్, నువ్వూరు రెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు , సిహెచ్ శివ, భవాని, తూపిల్లి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**పోటుపాలెంలో...** బిజెపి సీనియర్ నాయకులు గాలి ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో గూడూరు రూరల్ మండలం పోటుపాలెంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు జరిగే సేవ పక్వాడి కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, చెన్నూరు పిహెచ్సి వైద్యులు ద్వారా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ మండలం అధ్యక్షులు ఆల్తూరు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆరికట్ల పద్మయ్య నాయుడు, రేలంగి రవి, కార్యదర్శి పడమంచి కోటేశ్వరరావు, గుంటపూడి మధు, ఎన్డీఏ నాయకులు జయంబు సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,గుంటపూడి సుమన్, పెంచల ప్రసాద్, శ్రీహరి,తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# బల్లవోలు నందు స్వస్త్ నారీ సశస్త్ అభియాన్



**చిల్లకూరు మేజర్ న్యూస్** చిల్లకూరు మండలం,బల్లవోలు గ్రామపంచాయతీ సచివాలయం వద్ద స్వస్త్ నారీ స్వశస్త్ అభినయన్ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుడు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో స్త్రీలకు క్యాన్సర్, టి.బి మొదలైన దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లయితే గుర్తించి చేసి వారి వివరాలను ప్రభుత్వానికి పంపించి వారికి చికిత్స చేయుటకు కూటమి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని చింతవరం ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. ఏడుకొండలు, హెచ్.ఈ. ఓ హాజరత్తయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పిలు మమత, ప్రవళిక, ఏ.ఎన్.ఎంలు జయలక్ష్మి, శ్రీదేవి మరియు అంగన్వాడి సిబ్బంది పౌష్టిక ఆహారం గురించి స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి కోరిన మేరకు నారాయణ మెడికల్ హాస్పిటల్ సౌజన్యంతో బల్లవోలు మరి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈరోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో నెల్లూరుకు వెళ్లి కార్పొరేట్ వైద్యం చేయించుకోలేనటువంటి పేద ప్రజలు అందరు కూడా విచ్చేసి, వారికి ఆరోగ్యపరంగా ఉన్నటువంటి సమస్యలను నారాయణ హాస్పిటల్ డాక్టర్ నికిత,కంటి వైద్యులు డాక్టర్. శ్రీనివాసులు, పి.ఆర్.ఓ ఎన్ సురేంద్ర, హాస్పిటల్స్ సిబ్బంది అందరూ కలిసి బల్లవోలు మరియు గ్రామ చుట్టుపక్కల ప్రజలకు అనేక రకాలైన పరీక్షలు జరిపి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి , సాగునీటి సంఘం అధ్యక్షుడు చాకర్ లక్ష్మీ నరసింహం, ఉపాధ్యక్షుడు సిహెచ్ వినోద్, దువ్వూరు వేణుగోపాల్ రెడ్డి, జై చంద్ర రెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కే బి పురం మండలం యుటిఎఫ్ వారిచే ఉత్తమ ఉపాధ్యాయురాలికు ఘన సన్మానం

**కెవిబిపురం మేజర్ న్యూస్:** కే విబి పురం మండలంలోని కేజీబీవీ పాఠశాల నందు PETగా పని చేస్తూ తమ యొక్క పాఠశాల విద్యార్థులను అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విధంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు దగ్గర నుండి అన్ని రకాల అవార్డులు తీసుకొస్తున ఉపాధ్యాయురాలి ప్రతిభను గుర్తిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సావిత్రిని, కె.వి. బి.పురం మండల శాఖ వారు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారి యొక్క సర్వీస్ రూల్స్, వారి యొక్క సెలవులు విషయము, వారిని పర్మినెంట్ చేయుటకు గట్టిగా ప్రయత్నం చేయాలని కోరడం జరిగినది. వారు కచ్చితంగా మీ యొక్క సమస్యలను జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులు తెలియజేసి అవి నెరవేరేటట్టుగా ప్రయత్నం చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ సుకన్య, జిల్లా పూర్వసహాధ్యక్షులు సూర్య ప్రకాష్ , జిల్లా కార్యదర్శి అక్కుపల్లి. హేమాంబరధరరావు, జిల్లా హైకోపాధ్యాయ పత్రిక కన్వీనర్ మునయ్య గారు, మండల అధ్యక్షులు ఎర్రమల్లి.పురుషోత్తం, సీనియర్ నాయకులు ధర్మరాజు రెడ్డి, జిల్లా కౌన్సిలర్ కానవనం బేటి.శ్రీదేవి, మండల సహా అధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ కార్యకర్త గొల్ల రవికుమార్ గారు సూపర్ పవన్ , మరియు కేజీబీవీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




## ఓజోన్ పొరను రక్షించుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రపంచ జీవరాసుల మనుగడకు ఎంతగానో ఉపయోగపడుతున్న ఓజోన్ పొరను రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వాతావరణం లోని స్ట్రార్ట్ స్ఫియర్ లో ఉన్న ఓజోన్ పొర సూర్యకాంతి లోని అతినీల లోహిత కిరణాలను శోషించుకోవడం ద్వారా భూమిపై ఉన్న జీవరాసులను రక్షిస్తుందని ఆమె వివరించారు. అయితే ఈ పొర అనేక కారణాలు వలన క్షీణిస్తోందని, తద్వారా సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాలు భూమిపై నున్న జీవరాసులపై నేరుగా పడి అనేక రుగ్మతలకు కారణమవుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఐక్యూ ఏపీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అధ్యాపకులు ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ప్లేట్లు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని చెంబడిపాళెం ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు ప్లేట్లు పంపిణీ చేశారు. గురువారం ఉదయం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గూడూరుకు చెందిన రసూల్ దాతృత్వంతో విద్యార్దులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాంచన క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు డివి మల్లిఖార్జున్‌రావు పాఠశాల ఉపాధ్యాయులు నరసారెడ్డి, పద్మ. ఎంవిఎస్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ భూములపై విచారణ జరిపించాలి



**గూడూరు, మేజర్ న్యూస్** నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అయిన సీలింగ్ భూములపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆందోళన చేపట్టారు. గురువారం ఉదయం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క చిల్లకూరు మండలం లోనే 13 వేల ఈ ఎకరాల సీలింగ్ భూములు ఉన్నాయన్నారు. నేడు అవి పూర్తిగా అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా సుమారు 200 కోట్ల రూపాయలు విలువచేసే సీలింగ్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపించారు. పేదల కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ భూములను సేకరించిందని గుర్తు చేశారు. సీలింగ్ భూముల వ్యవహారంలో అక్రమార్కులకు అండగా నిలిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గుంట పోరంబోకులు ఉంటే అవి మాయమైపోయాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణయ్య సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పూల చంద్ర శేఖర్ చిల్లకూరు మండలం ఇంచార్జి ,వేమయ, గుంటమడుగు సుబరామరాజు, గూడూరు మండలం ఇంచార్జి సుబ్బారావు, జిల్లా నాయుకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ సెన్సెస్ ను పరిశీలించిన తాసిల్దార్ ఇక్బాల్



**వాకాడు, మేజర్ న్యూస్** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వాకాడు మండలంలోని కొండూరు రెవెన్యూ గ్రామములో గురువారం నిర్వహించుచున్న ఏడవ మైనర్ ఇరిగేషన్ సెన్సస్ పనితీరును వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విఆర్ఓ హరిబాబును కొండూరు గ్రామంలో ఉన్నటువంటి ఇరిగేషన్ బోరు బావులు సెన్సెస్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు, విఆర్ఓ హరిబాబు స్పందించి కొండూరు పంచాయతీ గ్రామంలో పరిధిలో 104 ఇరిగేషన్ బావులు ఉన్నాయని తాసిల్దార్ ఇక్బాల్ కు తెలియజేశారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కుప్పం అర్బన్ టీడీపీ అధ్యక్షుడిగా కాణిపాకం వెంకటేశ్



**కుప్పం,మేజర్ న్యూస్:** టీడీపీ కుప్పం అర్బన్ అధ్యక్షుడిగా కాణిపాకం వెంకటేశ్ నియమితులయ్యారు.ఇటీవల మండల అధ్యక్ష పదవులకు సంబంధించి పార్టీ ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరించింది.ఈ నేపథ్యంలో కాణిపాకం వెంకటేశ్‌కు అధ్యక్ష పదవి కట్టబెట్టింది. ఆయన నియామకం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నూతనంగా నియమించబడిన కుప్పం అర్బన్ పార్టీ అధ్యక్షులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఎమ్మెల్యే దృష్టికి ఇందిరానగర్ సమస్యలు

### - పరిష్కరించిన మున్సిపల్ అధికారులు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ 11 వ వార్డు ఇందిరానగర్ వాసులు ఇటీవల ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పర్యటించినప్పుడు త్రాగునీటి ఇబ్బంది, వీధి లైట్లు, మురికి కాల్వ అపరిశుభ్రత గురించి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.. స్థానిక తెలుగుదేశం నాయకులు మునిసిపల్ అధికారులకు తెలియజేసారు. ఎమ్మెల్యే ఆదేశాలు తో అధికారులు స్పందించి సమస్యలు. వెంటనే పరిష్కరించి నందుకు ధన్యవాదములు తెలిపారు.

## డ్రగ్స్ వద్దు....ఆరోగ్యం ముద్దు..




**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** మత్తు పదార్థాల వాడకంతో ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయు లు కృష్ణయ్య అన్నా రు. పాఠశాలలో గురువారం నో డ్రగ్స్ నో స్మోకింగ్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామ చావిడి వద్ద డ్రగ్స్ మరియు పొగ తాగడం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ విద్యార్థులచే లఘు నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణశేఖర్ రెడ్డి, కుప్పయ్య, స్కౌట్ మాస్టర్ జయసింహ, గైడ్ కెప్టెన్ పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం రూరల్ మండల అధ్యక్షుడుగా రాజగోపాల్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం రూరల్ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్ నియమితులయ్యారు. ఈయన గత వైసీపీ హయంలో కుప్పం ఎంపీపీ స్థానానికి పోటీ చేశారు.అనంతరం టీడీపీ అధిష్ఠానం ఆయనకు రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించింది. ఈ మేరకు ఆయన నియామకాన్ని పలువురు అభినందించారు. నూతనంగా నియమించబడిన కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు రాజ్ గోపాల్ కు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసారు.

# జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆర్ ఎస్ కె ల ద్వారా యూరియా పంపిణీ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీలో భాగంగా గురువారం చిత్తూరు, పూతలపట్టు, జి డి నెల్లూరు, కుప్పం, పలమనేరు, పుంగనూరు నగరి నియోజకవర్గ పరిధిలోని 125 క్లస్టర్ లలో 3,293 మెట్రిక్ టన్నులు నిల్వ ఉందని తెలిపారు. ఆర్ ఎస్ కె లు,ప్రైవేట్ షాప్స్, సొసైటిలలో యూరియా పంపి ణీని పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి పొరబాట్లు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.రైతులకు ఆర్ఎస్‌కెల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని, యూరియా నిల్వలు ఉన్నాయని, ఈ నిల్వలు రైతుల అవసరాలకు సరిపోతాయన్నారు. అవసరం అయితే ఇంకా యూరి యా జిల్లాకు తెప్పించడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం 45 వేల హెక్టార్లలో పంటలు పండించగా 15 వేల మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేశామని, యూరియా పంపిణీ రైతులు పండిస్తున్న పంటను బట్టి ఇస్తున్నామని, అవసరమైన మేర మాత్రమే యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ పై ప్రకటనలు తెలిపారు.

# రొయ్య రైతులపై అమెరికా సుంకాల ప్రభావంపై ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తికి కేంద్రం స్పందన



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై లోక్‌సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రస్తావించిన విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. అమెరికా విధించిన దిగుమతి సుంకాల కారణంగా రొయ్య రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రం నుండి ఉత్పత్తి అయ్యే రొయ్యలలో దాదాపు 70 శాతం అమెరికాకు ఎగుమతి అవుతుండగా, తిరుపతి జిల్లాలోనే 28 వేల ఎకరాల్లో సుమారు 1.25 లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతోందని ఎంపీ కేంద్రానికి వివరించారు. ఈ విషయంపై సమగ్ర పరిశీలన జరిపిన తర్వాత, మెరైన్ ప్రొడక్ట్స్ ఎగుమతి అభివృద్ధి అథారిటీ (ఎంపెడా)తో చర్చించి పలు చర్యలు చేపట్టినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ తెలిపారు. అమెరికా పరస్పర సుంకాల నిర్ణయం నేపథ్యంలో ఆక్వా రైతులు నష్టపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అధిక విలువ కలిగిన సముద్ర జాతుల ఉత్పత్తి వైపు దృష్టి సారించిందని తెలిపారు. ఇందులో సీబాస్, కోబియా, పాంపానో, క్రాబ్, తిలాపియా, గ్రూపర్, బ్లాక్ టైగర్, స్కాంపి వంటి జాతులను ప్రోత్సహిస్తోందన్నారు. తద్వారా ఆక్వాకల్చర్ రైతుల ఆదాయ భద్రతను పెంచి, అమెరికా వంటి ప్రధాన మార్కెట్లలో టారిఫ్‌ల కారణంగా వచ్చే ఆదాయ నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తెలియజేశారు. అంతేకాకుండా, ఎంపెడా ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్కెట్లను గుర్తించడం తోపాటుగా, ఇప్పటికే ఉన్న మార్కెట్లను విస్తరించే దిశగా కృషి చేస్తోందన్నారు. రైతులకు లాభదాయకమైన ధరలు లభించేలా విదేశీ ప్రదర్శనలు, కొనుగోలు, అమ్మకందారుల సమావేశాలు, వాణిజ్య ప్రతినిధి బృందాల ద్వారా చర్యలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. దేశీయ మార్కెట్లో ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంపొందించేందుకు కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపిందని తెలియజేశారు. ఆక్వా రైతుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపట్టేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అమెరికా సహా పలు దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపి, మార్కెట్ యాక్సెస్ పెంపు, టారిఫ్ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.

### ఇళ్ళ పట్టాల పంపిణీకి చేపట్టిన

# భూ సేకరణకు సంబంధించి ఆడిట్ పేరాలకు వివరణ ఇవ్వండి

## - డిఆర్ఓ మోహన్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇళ్ళ పట్టాల మంజూరుకు సేకరించిన భూ వివరాలకు సంబంధించి ఆడిట్ పేరాలకు సమాధానాలు వెంటనే పంపాలని తహశీల్దార్ లను డి ఆర్ ఓ ఆదేశించారు. గురువారం ఇళ్ళ పట్టా పంపిణీ భూసేకరణ పై చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి ఆర్ డి ఓ లు, తహశీల్దార్ లతో డి ఆర్ ఓ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ పుంగనూరులో సర్వే నెం 335/2 లో ఇళ్ళ పట్టాల కొరకు సేకరించిన భూమిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించారన్న అంశానికి సంబంధించి వివరణ ఇవ్వాలన్నారు. అలాగే పుంగనూరులో ఇళ్ళ పట్టాల కొరకు 363 మందికి ఒక సెంట్ భూమి కి బదులు 1.5 సెంట్ భూ పంపిణీ చేశారన్నారు. 452 మంది కొరకు 8.22 ఎకరాల భూమి సేకరించగా కేవలం 246 మందికి మాత్రమే పంపిణీ చేశారని అందుకుగల కారణాలను వివరించాలన్నారు. చిత్తూరు పట్టణ పరిధిలో అనుపల్లి, బండపల్లి, దొడ్డిపల్లి ప్రాంతాలలో భూ సేకరణ ఎక్కువ చేశారని, నిర్దేశించిన లక్ష్యం కంటే తక్కువ మంది లబ్దిదారులకు పంపిణీ చేశారన్నారు. పూతలపట్టు మండలం లో సర్వే నెం. 439 లో ఒడ్డుపల్లి, పోలవరం లో భూసేకరణ వివరాలను సమర్పించాలన్నారు. జిల్లాలో ప్రతి మండలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్ల భూమి పంపిణీ చేయాల్సి ఉండగా కొంత మంది లబ్దిదారులకు ఒక సెంట్, 1.25 సెంట్లు, 1.35 సెంట్లు ఇళ్ళ పట్టాల పంపిణీ చేశారని ఇందుకు గల కారణాలను తహశీల్దార్ వద్ద నుండి ఆర్ డి ఓ లు సేకరించి నివేదిక రూపం లో పంపాలన్నారు. ఆడిట్ పేరాలకు సంబంధించి సమాధానాలను వీలైనంత త్వరగా సిద్ధం చేసి పంపాలని ఆర్ డి ఓ లను ఆదేశించారు.

# మంత్రి లోకేష్‌ని కలసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతదేశంలో తొలి శివాలయం గుడిమల్లం ఆలయం చరిత్ర బుక్ లెట్‌ను నారా లోకేష్‌కి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అందించారు. ఆలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆలయన్ని మరింత అభివృద్ధి చేస్తామని నారా లోకేష్ తెలిపారు.

# ఎస్ ఆర్ పురం మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు స్థల పరిశీలించిన కలెక్టర్



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు గురువారం స్థల పరిశీలన చేయడం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జిల్లాలో పరిశ్రమల సెక్టార్లలో పారిశ్రామిక పార్కులు రాబోతున్నాయని తెలిపారు అందులో భాగంగా జీడి నెల్లూరు నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థానిక ఎం ఎల్ ఏ డాక్టర్ థామస్ అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపిఐఐసి ద్వారా స్థల పరిశీలన చేయుటకు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. పరిశ్రమలకు ఎస్ఆర్‌పురం మండలంలోని పాతపాలెం, 56-కన్నికాపురం, జిఎంఆర్‌పురం రెవెన్యూ గ్రామాలలో 1,000 ఎకరాల ప్రభుత్వ, డికెటి, ప్రైవేట్ భూ సేకరణకు స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలు రైతులతో చర్చించడం జరిగిందని, ఈ విషయమై మరిన్ని సార్లు పరిశీలన చేయవలసి ఉందన్నారు. ఈ పర్యటనలో ఏపిఐఐసి జెడ్ ఎం సుబ్బారావు, ఎస్ ఆర్ పురం తహశీల్దార్ లోకనాథ పిళ్ళై, మోహన్ మురళి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సూర్యప్రభ వాహనం ట్రయల్ రన్

**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వినియోగించే సూర్యప్రభ వాహనం పటిష్టతను పరిశీలించేందుకు బుధవారం టీటీడీ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ వాహన సేవ సమయంలో వాహనబేరర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పాల్గొన్నారు.

### టీటీడీకి రూ.10 లక్షల విరాళం

విజయ నగరానికి చెందిన కృష్ణ హరీశ్ ఈశ్వర అనే భక్తుడు గురువారం టీటీడీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి రూ. 10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.



# 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధంగా కనకాచలంపై వెలసిన దుర్గాంబికా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22 నుంచి నిర్వహించినట్లు నీవ్ బాపిరెడ్డి గురువారం తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వాస నామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి సోమవారము నుంచి ఆశ్వీయుజ శుద్ధ దశమి బుధవారం వరకు జరిగే శ్రీ కనక దుర్గాంబ అమ్మవారికి దేవి నవరాత్రి మహోత్సవాల్లో ఈనెల 22న సోమవారం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి ఉదయం రాజరాజేశ్వరి దేవి అలంకారం. 23న మంగళవారం ఆశ్వయుజ శుద్ధ విదియ శ్రీ మీనాక్షి అమ్మవారి అలంకారం. 24న బుధవారం ఆశ్వయుజ శుద్ధ తదియ శ్రీ వైష్ణవి దేవి అలంకారం. 25న గురువారం ఆశ్వయుజ శుద్ధ చవితి శ్రీ మహాలక్ష్మి అలంకారం. 26న శుక్రవారం ఆశ్వయుజ శుద్ధ పంచమి శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం. 27న శనివారం ఆశ్వయుజ శుద్ధ షష్టి శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం. 28న ఆదివారం ఆశ్వయుజ శుద్ధ సప్తమి శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారం. 29న సోమవారం ఆశ్వయుజ శుద్ధ అష్టమి శ్రీ సరస్వతి దేవి అలంకారం. 30న మంగళవారం ఆశ్వయుజ శుద్ధ నవమి శ్రీదుర్గాదేవి అలంకారం. అక్టోబర్ 1న బుధవారం ఆశ్వయుజ శుద్ధ దశమి శ్రీ మహిషాసుర మర్దిని అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మహిళ పాడి రైతులను ప్రోత్సహించాలి : కలెక్టర్ సుమిత్‌కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధుల వృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధుల అభివృద్ధి వార్షిక రుణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎస్‌హెచ్‌జి మహిళల ఆర్థికాభివృద్ధిలో భాగంగా వ్యవసాయ, అనుబంధ ఇతర రంగాలకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలన్నారు. మహిళలకు తమ ఇంటి వద్ద ఉన్న అవకాశాన్ని బట్టి కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు అవసరమైన అవగాహన కల్పించి విత్తనాలు సరఫరా చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు పోషకాహారంపై అవగాహన పెంచాలన్నారు. సిడిపిఓలు క్షేత్రస్థాయిలో ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసే నివేదికలు అందజేయాలని ఐ సి డి ఎస్ పి డి ని ఆదేశించారు.బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి మంచి పౌష్టిక ఆహారం అందజేయాలని ఆదేశించారు. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగంలో మహిళలు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తరఫున అందించే వివిధ పథకాల లబ్ధి గురించి వివరించాలన్నారు. మహిళా మండలి సమాఖ్యలో మండల అధికారులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ ఆధారిత జీవనోపాదుల ఏ పథకాలు అమలు చేయుచున్నారు వాటిని గ్రామీణ ప్రజలకు, లబ్ధిదారుల ఎంపిక ఎలా జరుగుతున్నదని, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్‌డిఏ అధికారులను ఆదేశించారు. నగరి, విజయపురము, కార్వేటినగరం, ఎస్ఆర్ పురం మండలాలలో, మహిళా రైతులకు ఉద్యానవన పంటలపై ఆసక్తి కలిగే విధంగా, ఉద్యానవన శాఖ అధికారులు, డిఆర్‌డిఏ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు.టిష్యూ కల్చర్ ద్వారా అరటి పంట, బొప్పాయి పంటలపై మండలాలలో మహిళ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మహిళ పాడి రైతులను గుర్తించి, వారికి అవగాహన కల్పించి వారి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. సొంత భూమి కలిగి ఉన్న మహిళ రైతులు స్వయం సహాయక సంఘంలో సభ్యులై ఉండాలి, పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలి. గ్రామస్థాయిలో పశు సంపద కలిగిన ప్రతి మహిళా పాడి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అందుకు పశు సంవర్ధక శాఖ కృషి చేయాలని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం మహిళలు పాల్గొనే విధంగా సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు, వ్యవసాయ రంగంలో మహిళలకు డ్రోన్ వినియోగంపై విస్తృతంగా శిక్షణ కార్యక్రమాల నిర్వహించాలి, చిరుధాన్యాలపై, ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని జవిలి వీధి, మదనపల్లె రోడ్, బజారు వీది, కాకాతోపు,గాంధీ నగర్ ప్రాంతాలలో గల నిర్మాణ భవనాలను మునిసిపల్ కమిషనర్ ఎన్ వి రమణా రెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తో కలిసి ఆకస్మికముగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్లాన్ ప్రకారమే 'ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సదరు భవన నిర్మాణ యజమానులను ఆదేశించినారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము అనధికార లే-అవుట్ ల క్రమబద్ధీకరణ పథకము ( ఎల్ఆర్ఎస్ ) 2020 ద్వారా కట్ అఫ్ డేట్ 30.06. 2025 నాటికి రిజిష్టర్ అయిన అనధికార లే-అవుట్ లు, ప్లాట్లును క్రమబద్దీకరించుటకు ప్రభుత్వము అవకాశము కల్పించినదని సదరు పథకము ద్వారా ప్రోత్సహకాలు అయినటువంటి 7 శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు,10 శాతం - 45 రోజుల లోపు రుసుము చెల్లించినయెడల (పెనాలిజషన్ చార్జెస్) రాయితీ,5 శాతం - 46 రోజుల నుండి 90 రోజుల లోపు పూర్తి రుసుము చెల్లించిన యెడల రాయితీ లభించును. పురపాలక సంఘ పరిధిలో గల అనధికార లే-బెట్ల యజమానులు, ప్లాట్ లబ్దిదారులు అందరూ విధిగా 30 అడుగుల రోడ్ ను కలిగి ఉండవలెనని, డ్రైన్స్, నీటి పైప్ లైన్ లు తదితర మౌళిక వసతులు కల్పనకు వీలుగా ప్లాట్లను నిర్ణీత గడువు లోగా క్రమబద్ధీకరించుకొనవలెనని తెలియజేసినారు. సదరు పథకము ద్వారా చట్ట బద్ధమైన భవన నిర్మాణ అనుమతులు, విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజీ, సీనరేజి కనెక్షన్ల వంటి మౌళిక వసతులు కల్పించబడునని భవిష్యత్తులో న్యాయబద్ధమైన లావాదేవీలు, సులభతర రిజిస్ట్రేషన్లు, బ్యాంకు ఋణాలు రెగ్యులర్ చేయబడిన ప్లాట్లపై మాత్రమే ఇవ్వబడునని సదరు పథకమును అందరూ ఉపయోగించుకొనవలసినదిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి రమణా రెడ్డి, టి పి ఓ, పి.ఇందిర, రెవెన్యూ ఆఫీసర్ బి.అనిల్ కుమార్, వార్డు ప్లానింగ్ సెక్రెటరీలు వారు పాల్గొన్నారు.

# సరిహద్దు అటవీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తా

## - డీఎఫ్ఓ సుబ్బరాజు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా మూడు రాష్ట్రాల సరిహద్దుకు సంబంధించిందని ప్రధానంగా ఏనుగుల దాడులలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిశీలించడంతో పాటు ఏనుగుల దాడులను .. శక్తి వంచన లేకుండా విధులు నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు నూతన డిఎఫ్ఓ సుబ్బరాజు తెలిపారు.. గురువారం డీఎఫ్ఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు కాపాడడంతోపాటు.. ఏనుగుల నియంత్రణకు.. సిబ్బంది సహకారంతో.. అవసరమైన అన్ని చర్యలు చెప్పడం జరుగుతుందన్నారు.. ప్రభుత్వం తనకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించడంలో.. అన్ని రకాలుగా ముందుంటాను అలాగే.. గతంలో విధులు నిర్వహించిన ప్రాంతాల కన్నా ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్య వహిస్తున్న చిత్తూరు జిల్లాలో.. విధులు నిర్వహించడం.. సంతోషంగా ఉందని, బాధ్యత పరంగా ఇది ఒక సవాలుగా తీసుకొని. విధులను చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించడంతోపాటు.. అటు ఏనుగుల నియంత్రణ ఇటు రైతులు ఏనుగుల ద్వారా ఎదుర్కొన్న కష్టాల నియంత్రణకు.. శక్తివంతులు లేకుండా కృషి చేయడం జరుగుతుందని గతంలో లాగానే సిబ్బంది సహకారం పూర్తిగా తీసుకొని.. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# టీడీపీ మండల అధ్యక్షుడుగా నందిగం ఉదయ్



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా నందిగం ఉదయ్ కుమార్‌ను పార్టీ అధిష్టానం గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని కల్పించిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా టీడీపీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేస్తానని, ప్రతి ఒక్కరి కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,ప్రతి ఒక్క కార్యకర్త కోసం వారి వెంట ఉండి వారి కష్టసుఖాలలో తోడు ఉంటానన్నారు. శాంతిపురం మండల నాయకులు, కార్యకర్తల సహాయంతో పార్టీ పురోగతి కోసం పనిచేస్తానన్నారు. అనంతరం నందిగం ఉదయ్ కుమార్ పలువురు నాయకులు శాంతిపురం కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి కార్యకర్తలతో కలిసి పార్టీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నందిగం ఉదయ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల నాయకులు విజయరామరెడ్డి పివి నాగరాజు ఆర్ఎస్ మనీ చంద్రశేఖర్ కార్యకర్తలు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వంద వసంతాల పండుగ నిర్వహణపై సమావేశం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రాజా పానుగంటి బంగారమ్మ సీతారామనాయనిం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వంద వసంతాల వార్షికోత్సవం నిర్వహణపై గురువారం అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ 1921లో స్థాపించిన పాఠశాల వంద వసంతాల వార్షికోత్సవాన్ని కరోనా కారణంగా 2021లో నిర్వహించలేకపోయినట్లు పేర్కొన్నారు. ఈఏడాది వార్షికోత్సవం నిర్వహించేందుకు అభిప్రాయ సేకరణ తీసుకుంటున్నట్లు తెలిపారు. తదుపరి సమావేశాన్ని ఈనెల 28న ఆదివారం ఉదయం 10 గంటలకు పాఠశాలలో నిర్వహించను న్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోపాలకృష్ణ, చిట్టిబాబు, పురుషోత్తం రెడ్డి, కుమార్ మోహన్, నిరంజన్, త్రిమూర్తి, కేశవ, లింకన్, రంగయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వారధి ఇండియా ఫౌండేషన్, స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎస్వీ యూ క్యాంపస్ పాఠశాలలో విద్యార్థులకు మానసిక అభివృద్ధిలో పాఠశాల పాత్ర, విద్యాభివృద్ధిలో సోషల్ మీడియా పాత్ర అనే అంశంపై జిల్లా స్థాయి వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష గౌరీ శంకర్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య ప్రారంభించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ధృవపత్రాలను అందజేశారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు అక్టోబర్ 16న వ్యాసరచన, 18వ తేదీన డిబేట్ పోటీలను రాష్ట్ర స్థాయిలో ఆన్లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్ తెలిపారు.

# వైభవంగా ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు

## - ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ...



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఓం శ్రీ శక్తి చాముం డేశ్వరి దేవి ఆలయంలో దసరా సందర్భంగా ఈ నెల 22వ తేదీ సోమవారం నుంచి అక్టోబర్ 2 వ తేదీ గురువారం వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల గుంట ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి అమ్మవారినీ రోజుకు ఒక రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి తిరుమల దేవస్థానం శ్రీవారి పాదాల చెంత తిరుపతి తుమ్మల గుంటలో అత్యంత పవిత్రమైన మహిమగల పురాతనమైన అమ్మలగన్న అమ్మ జగన్మాత శ్రీ శ్రీ శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వెలసింది. ఈ ఆలయంలో సకల దేవతలు వెలిశారు. శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో నిత్యం విశేష పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి జగన్మాతను అత్యంత వైభవంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారన్నారు. ఈ పవిత్రమైన మహిమగల శక్తి స్వరూపిణి అమ్మలగన్న అమ్మ జగన్మాత శ్రీ చాముండేశ్వరి దేవినీ భక్తి శ్రద్ధలతో పూజించి పూజలు చేసి పూజిస్తే భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో గత 36 సంవత్సరాలగా దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా రోజుకో ప్రత్యేక అలంకారంతో సాక్ష్యాత్తు ఆ జగన్మాత దివి నుంచి భువికి దిగివచ్చిన విధంగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి జగన్మాతను దర్శించుకొని వెళుతున్నారు.

# సురేంద్ర నాయుడుకు చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి

## - పలువురు ఉద్యోగుల అభినందనలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి నందు సూపరింటెండెంట్ ఇంజనీర్గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సురేంద్రనాయుడు..చీఫ్ ఇంజనీర్ (ఓ అండ్ ఎం) గా పదోన్నతి పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం ఎస్పీడీసీఎల్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) డిస్కం సెక్రటరీ వి.దేవేంద్ర రెడ్డి, రీజనల్ ప్రెసిడెంట్ వెలకటూరి గోపి, రూరల్ డివిజన్ సెక్రెటరీ మునుస్వామి, సర్కిల్ ఆఫీస్ సెక్రటరీ బాలకృష్ణ, ప్రెసిడెంట్ త్యాగరాజ, వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకులు అలాగే కార్మిక సోదరులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## రక్తదానంతో ప్రాణదాతలు కావాలి : మన్నెం రామిరెడ్డి పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి పిలుపునిచ్చారు. కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల, జాతీయ సేవా విభాగం, విజయశ్రీ బ్లడ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్.వాసు జ్యోతి ప్రజ్వలన చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం చాలా గొప్పదని, సరైన సమయంలో రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని కోరారు. డా.ఎన్. వాసు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండుసార్లు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని, ఇందులో కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం.రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం.అరవింద్ కుమార్ రెడ్డి, బ్లడ్ సెంటర్ నిర్వాహకులు హరికృష్ణ, జాతీయ సేవ విభాగం కో ఆర్డినేటర్స్ జి. లక్ష్మీకాంత్, ఎస్. చక్రిశ్రీధర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

**- క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, మానసిక చైతన్యం పెంపొందిస్తుంది : ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ పి.ఎస్.మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంపొందుతుందని, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, మానసిక చైతన్యం పెంపొందిస్తుంధని ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్.మునిరత్నం,కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కంగుంది గ్రామంలో తదేకం టీమ్ ఆధ్వర్యంలో బౌల్డరింగ్ జిమ్ భూమి పూజ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్.మునిరత్నం, కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ హాజరై భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, మానసిక చైతన్యం పెంపొందించడంతో పాటు కొత్త అవకాశాలకు మార్గం చూపుతాయని పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనల ప్రకారం కుప్పం నియోజకవర్గాన్ని ఒక మోడల్ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు క్రీడా వసతులు, విద్య, పరిశ్రమలు, ఆరోగ్య రంగాలలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కుప్పం ప్రాంతంలో మొదటిసారి బౌల్డరింగ్ జిమ్ స్థాపన జరుగుతుండటం స్థానిక యువతకు క్రీడా ప్రోత్సాహం కలిగిస్తుందని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఇక్కడి నుంచి వెలువడే అవకాశం ఉందని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డులు పొంది ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, ఉపాధి హామీ ఏపిఓ మురుగేషన్ సూచించారు. గురువారం కోగిలేరు గిరిజన కాలనీలో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వారికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని వినియోగించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం వల్ల అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ హేమలత తెలిపారు.గిరిజన ఆవాస ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ హనుమంతు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, నాయకులు మురహరి రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంస్కృతితోనే దేశ ఔన్నత్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి సంప్రదాయాలలోనే మన దేశ ఔన్నత్యం ఇమిడి ఉందని వివేకానంద కేంద్ర అఖిలభారత ఉపాధ్యక్షులు హనుమంతరావు పేర్కొన్నారు. ఎస్వియూ లోని స్టూడెం ట్ వెల్ఫేర్ అండ్ కల్చర్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో సెనేట్ హాల్లో గురువారం 'రోల్ ఆఫ్ కల్చర్ ఇన్ బిల్డింగ్ నేషనలిజం' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సంస్కృతీ సాంప్రదాయాల విషయంలో ప్రపంచానికే భారత దేశం మార్గదర్శకమైందని చెప్పారు. ఈ విషయాన్ని స్వామి వివేకా నంద ఆ నేడే చాటి చెప్పారని గుర్తు చేశారు. స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ ఆచార్య బీవీ మురళీధర్ మాట్లాడుతూ సంస్కృతి పరిరక్షణ యువతరం పైనే ఉందన్నారు. స్వామి వివేకానంద జీవితం అందించిన సందేశాన్ని తెలుసుకోవాలన్నారు. కల్చరల్ అఫైర్స్ కోఆర్డినేటర్ డా.పత్తిపాటి వివేక్ చౌదరి మాట్లాడుతూ మన కళలు, సాహిత్యం సంస్కృతిని తెలియ జేస్తాయని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కేంద్ర ప్రతినిధులు రవినాయుడు, చెరుకూరి ప్రసాద్, ఉదయ్ కుమార్, రాజశేఖర్, శరత్‌బాబు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## ఆరోగ్యపరిరక్షణే లక్ష్యంగా నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్టు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతాల్లో వెనుకబడి వర్గాల తల్లులు, చిన్నారులకు ఉచిత పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా మలబార్ గ్రూప్ నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ను ప్రారంభించినట్లు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం హెడ్ రెజీష్ తెలిపారు. ఈ మేరకు మలబార్ గ్రూప్ వరల్డ్ ఆర్గనైజేషన్(డబ్ల్యూహెచ్‌వో) ఇండియాతో కలిసి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ. అహ్మద్, డబ్ల్యూహెచ్ వో ఇండియా ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ ఆఫ్రిన్లు, మలబార ప్రధాన కార్యాలయంలో కోయికోడ్లో సంతకం చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కు మలబార చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమలు చేస్తారన్నారు. తల్లులు, చిన్నారులకు ఉచితంగా పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించడం ద్వారా శారీరక, మానసిక, మేధో వికాసానికి తోడ్పడడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రారంభ దశలో ఢిల్లీలో అమలు కానున్న ఈ ప్రాజెక్ట్ తర్వాత అన్ని రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు. డబ్ల్యూహెచ్వి మద్దతుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో మలబార్ తన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు తమ చైర్మన్ సంకల్పించినట్లు తెలిపారు.

## పెరిటి కోళ్లు పెంపకంపై అవగాహన



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, పిడిఎఫ్ ఆర్‌డిఏ ఆధ్వర్యంలో పాపా నాయుడు పేటలో 100 యూనిట్ల పెరటి కోళ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి ఆర్ డిఏ మాట్లాడుతూ పెరటికోళ్లు అంటే నాటుకోళ్లు,వనరాజ వంటి కోళు తక్కువ పెట్టుబడితో కోళ్లను పెంచడం, ఇది సాంప్రదాయ వ్యవసాయ పద్ధతి అన్నారు. పెట్టుబడి పెట్టిన కొద్దికాలంలోనే లాభాలు వస్తాయన్నారు. ఈ కోళ్లు గుడ్లు పెట్టడం వల్ల ఆ ఆదాయం మనకు లాభదాయకమన్నారు. కోళ్ల పెంట విలువైన ఎరువుగా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ప్రజాప్రతినిధులు పిడిడి డిఆర్ డి ఏ, అడిషనల్ పీడీ, ఏపీఎం లు, సీసీ లు, సంఘమిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని ఎస్‌టియు మండల ఉపాధ్యాయ శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెద్దపంజాణి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎస్‌టియు మండల శాఖ కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు బాబురెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యలు మీద చర్చించారన్నారు. ఉద్యోగస్తులకు పెండింగ్ ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను కూడా విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్‌టియు పెద్దపంజాణి మండల ఉపాధ్యాయ శాఖ ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్ మాట్లాడుతూ పిఆర్సికి కమిటీని నియమిం చాలని, దసరా పండగ సందర్భంగా ఐఆర్ ప్రకటించి ఉద్యోగులకు తీపి కబురు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర నాయకులు వై.వాసన్న, అంజాద్ అలీ ఖాన్, మండల నాయకులు శివ ప్రకాష్ బాబు, శ్రీనివాసులు, లక్ష్మీపతి, హరీష్ రెడ్డి, నాగరాజు, బయన్న, నారాయణ స్వామి, దిలీప్ పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసమే స్వస్థ నారీ శశక్త్ శక్తివంతమైన కుటుంబం అభియాన్



**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వస్థ నారీ – శక్తివంతమైన కుటుంబం అభియాన్ కుప్పం మండల పరిధిలోని ఎన్. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో కొత్తఇండ్లు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యావంతమైన మహిళ–శక్తివంతమైన కుటుంబం అనే నినాదం తో మహిళలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు,ఈఎన్?టి, కంటి, రక్తపోటు, రక్తంలో చక్కెర, దంత పరీక్ష, క్యాన్సర్ (నోటి, స్తన, గర్భాశయ గల) పరీక్షలు,రోగ నిరోధక టీకాలు,గర్భిణీ స్త్రీల కోసం యాంటినేటల్ చెకప్, రక్తహీనత (అనీమియా) పరీక్ష,టెలిమెడిసిన్ సౌకర్యాలు, క్షయవ్యాధి (టిబి ) పరీక్ష, సికిల్ సెల్ అనీమియాపై ప్రత్యేక వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది,ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద ప్రసూతి ప్రయోజనాల పంపిణీ పై అవాహన ఆరోగ్యకరమైన జీవనశైలి, వెల్‌నెస్ అంశాలు పై అవగాహన ఇచ్చారు. ఆరోగ్య సేవలకు సులభంగా చేరుకోవడం:1)తల్లి శిశు రక్షణ (ఎంసిపి) కార్డు, 2) ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన నమోదు,3) ఆయుష్మాన్ వయ వందన కార్డు 4) సికిల్ సెల్ కార్డు 5) పోషణ ట్రాకర్‌లో లబ్ధిదారుల నమోదు మొదలగు వాటి గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ సుభాష్ రాజా, వైద్య ధికారిణి డాక్టర్ సుధారాణి, ముత్తు కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది సర్పంచ్ కుమారస్వామి, గ్రామపెద్దలు, బిడ్డ తల్లులు, మహిళలు, కిశోర బాలికలు, వృద్ధులు పాల్గొన్నారు.

## మూనోత్ పరిశ్రమ అగ్ని ప్రమాదం పరిశీలన



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** గోవిందవరం గ్రామపంచా యతీ మునత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అగ్ని ప్రమాదంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ పరిశీలించారు. అగ్ని ప్రమాదం సంభవించన కంపెనీని సందర్శించారు. పాపా నాయుడు పేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రథమ చికిత్స అందించుటకు సంసిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాపనాయుడుపేట వైద్యాధికారి డాక్టర్ ఎం నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## తంగేళ్లపాలెం పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్‌కు ఘన సన్మానం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలం తంగళ్ళ పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా ఎంపికై ప్రమాణస్వీకారం చేసిన బీసీ నాయకులు భీమాల భాస్కర్ ముదిరాజ్‌ని తెలుగుదేశం నేత రెడ్డివారి గురవారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పేట బాలాజీ రెడ్డి, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, పార్లమెంటు బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ రెడ్డి, ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి మునేయ్య, తొట్టంబేడు మండల నాయకులు బాల సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల వేలం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో గుడిపాల పోలీస్ స్టేషన్ రకాల కేసులో పట్టుబడిన వాహనాలను బహిరంగ వేలం నిర్వహించారు.ఈ బహిరంగ వేలం ద్వారా ప్రభు త్వ ఆదాయానికి రూ.3,70వేల ఆదాయం అందినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. వేలం పాటకు పాల్గొనేవారు ప్రతి ఒక్కరూ 2000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో అధికారులు, తహసీల్దార్, ఎస్సై రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో స్వచ్ఛత హై సేవ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛతా హై సేవ కార్యక్రమంలో భాగంగా ఎంఆర్‌ఓ కార్యాలయం ముందు పక్కన గడ్డి పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు.

## ఉచిత హోమియోపతి వైద్య శిబిరం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** క్లినికల్ రీసెర్చ్ యూనిట్, ఎంజీ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రేణిగుంట గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం కార్యక్రమంలో అనుభవజ్ఞులైన హోమియోపతి వైద్యులు పాల్గొని, వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులను పరీక్షించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే, వ్యాధి నివారణకు సంబంధించిన అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక రెడ్డి, డాక్టర్ అవంతిక, సహాయకులు జగదీష్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సేవా పక్వాడ కార్యక్రమం

**- పారిశుధ్య కార్మికులకు పండ్లు, బహుమతులను అందజేసిన భాజపా నాయకులు**

**- చంద్రగిరి సర్పంచ్‌ను సన్మానించిన బిజెపి నేతలు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ నాయకులు చంద్రగిరిలో సేవా పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మునిరాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట ముని ముఖ్య అతిథిగా చేశారు. చంద్రగిరి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సేవ పక్వాడ కార్యక్రమం చేపట్టారు. చంద్రగిరి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు బిజెపి నాయకులు పండ్లు, ఇతర బహుమతులు అందజేశారు. పంచాయతీ సర్పంచ్ రూప రామ్మూర్తి చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు బహుమతులను అందజేశారు. అనంతరం మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప రామ్మూర్తిని బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు కరపత్రాలు ఆవిష్కరణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని, ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు జేజి రెడ్డి అన్నారు. గురువారం సురావారిపల్లి సమీపంలోని సురభి గోవ సంరక్షణ శాలలో దసరా మహోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు రాత్రి 7:30 గంటల నుండి 9:30 మధ్య సమయంలో సాంస్కృతిక భజనలు, భక్తి ప్రబోధకాలు, జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 2 వ తేదీన కాళీ కాలభైరవ కళ్యాణోత్సవం జరుగుతుందని భక్తులందరూ కళ్యాణోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ సభ్యులు, ప్రవీణ్, లీలా కృష్ణ, హరి, మురుగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణ లక్ష్యం కావాలి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** గర్భవతులు బాలింతల్లో రక్తహీనత నివారణ లక్ష్యంగా వైద్యాధికారులు, సిబ్బంది పనిచేయాలని తెలుగుదేశం సీనియర్ నాయకులు చెలికం పాపిరెడ్డి అన్నారు. ఏంపేడు ఆధునిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇనగలూరు పంచాయతీలో గురువారం స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ గర్భవతులు కాన్పులన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే జరిగేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు గర్భవతులకు ఇచ్చే బలవర్ధక ఆహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులపై గ్రామీణీలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా దోమల నివారణ చర్యలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో శివారెడ్డి, సుబ్బయ్య, రామయ్య, నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, పీహెచ్సీ వైద్యాధికారి సుధీర్ కుమార్, పీహెచ్ఎన్ మల్లీశ్వరి, జ్యోతి, మధుమోహన్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి ధ్యానమహాయజ్ఞంలో పాల్గొన్న శ్రీ శక్తి పీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణం మహతి ఆడిటోరియంలో జరుగుతున్న ప్రపంచ శాంతి మహాయజ్ఞం కార్యక్రమంలో మాతాజీ మంత్ర మహేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధ్యాన మార్గం అనేది తరతరాలుగా, యుగయుగాలుగా మన ధర్మాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని, మానవాళిని రక్షిస్తున్న వరం అని తెలిపారు. దేవతలు, రుషులు, మునులు ధ్యాన మార్గాన్ని అనుసరించారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా దేవతలని మన మనసులో నిలుపుకొని ధ్యాన మార్గాన్ని అవలంబించినట్లయితే దేవతలు మనకు సాక్షాత్కరిస్తారు అని తెలియజేశారు. పూజ్యశ్రీ మాతాజీ వారి అనుగ్రహ భాష్యం వినడానికి, వారిని దర్శించుకోవడానికి దేశ విదేశాల నుండి 2500 మంది పాల్గొన్నారు.

## తిరుపతిలో ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటు చేయండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇప్పటి వరకు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలు లేకపోవడం దారుణమని, వెంటనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది కల్లూరు విష్ణు వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కాలేజియేట్ కమిషనర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తాకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం దారుణమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యను అందుకోవడంలో విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి వెంటనే నిర్మాణం చేపట్టి వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాలలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వినతి ఇచ్చినవారిలో హైకోర్టు న్యాయవాది ఆర్. అభిషేక్ రెడ్డి ఉన్నారు.

# యూరియా కొరత లేదు రైతులందరికీ పంపిణీ చేస్తాం

**- తప్పుడు ప్రచారాలు నమ్మకండి...**

**- రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్**



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో యూరియా కొరత లేదు. కుంబార్లపల్లి,ఓగు,చింతమాకులపల్లి, పాముగాని లపల్లి, కొంగాటం, పడిగెలకుప్పం, తోటకనుమ గోనమాకులపల్లి గ్రామాల్లో ఆర్.యస్.కే ద్వారా వ్యవసాయ శాఖ బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులందరికీ యూరియా పంపిణీ చేపట్టింది కుంబార్లపల్లిలో మండల పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్ మాట్లాడుతూ యూరియా ఎక్కడా కూడా కొరతలేదని రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు తెలిపారు. యూరియా పంపిణీ చేస్తూ యూరియా అతి వినియోగం వల్ల భూమి పాడవుతుందని తక్కువ మోతాదులో దప దఫాలుగా పంటల్లో యూరియా వినియోగం వల్ల భూసారం సమతుల్యత కాపాడవచ్చని తద్వారా భూసంరక్షణ జరిగి ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని తెలిపారు. అదేవిధంగా యూరియా నానో రూపంలో 500 యం. ఎల్ ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకున్నట్లయితే ఎకరానికి సరిపోతుందని దానికి తగినటువంటి స్టాక్ కూడా మండల కేంద్రంలో అందుబాటులో ఉందని రైతులకు తెలిపారు దీని ధర రు.225,తదుపరి కూడా మిగిలిన రైతు సేవా కేంద్రాల్లో మీడియా నిల్వలు ఉంచుతామని తెలిపారు అదే విధంగా గత రెండు నెలల కాలం నుండి మండల కేంద్రంలో డీలర్ల ద్వారా374.5 మెట్రిక్ టన్నులకు టోకెన్ సిస్టం ద్వారా ఒక్కొక్క డీలర్ నుండి 35 నుండి 40 టోకెన్ల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేస్తున్నట్లు రైతులకు సమస్య లేకుండా వ్యవసాయాధికారి కూడా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు అధ్యక్షులు నారాయణస్వామి,హరినాథ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలి



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఘన వ్యర్థాల నిర్వహణపై వార్డు కార్యదర్శులు అవగాహన పెంచుకోవాలని సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ చెప్పారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఐఎల్‌ఎస్జీ) సంస్థ ఆధ్వర్యంలో వార్డు పర్యావరణ, పారిశుధ్య కార్యదర్శులు, వార్డు అమినిటీ కార్యదర్శులకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక పరిధిలో ఘన, ప్లాస్టిక్, నిర్మాణ రంగ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ అంశాలపై కార్యదర్శులు సమగ్ర అవగాహన పెంచుకోవాలన్నారు. ఏఐఐఎల్‌ఎస్జీ సంస్థ శిక్షకులు డా.కె. శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాలిడ్ బెస్ట్ మేనేజ్మెంట్ విధానాలపై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం తనిఖీ



**యాదమరి, మేజర్‌న్యూస్:** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.సుదర్శన్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం ఆయన మండల పరిధి కొనాపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బలవంతమైన కుటుంబంగా మారుతుందని చెప్పారు.అందులో భాగంగానే ప్రధాని మోడీ ఆరోగ్యకరమైన మహిళా బలమైన కుటుంబం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు.దీనిలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని చెప్పారు. ప్రధానంగా రక్తపోటు, రొమ్ము కెన్సర్, గర్భాశయ కేన్సర్,కు సంబంధించిన పరీక్షలు చేస్తారన్నారు. అనంతరం కార్యక్రమ అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి డా.అనిల్ కుమార్ నాయక్, సీహెచ్ఓ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం(సుబ్బు)



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు యువతకు ఆదర్శప్రాయమైన సుబ్రహ్మణ్యం ను గుడిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ జాతీయ తెలుగుదేశం పార్టీ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం(సుబ్బు) మాట్లాడుతూ తమ ఆరాధ్య దైవం , అభివృద్ధి ప్రదాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నారా లోకేష్ మరియు ఇక్కడ పొలిటికల్ చైర్మన్ ఎమ్మెల్సీడా. కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డా. సురేష్ వారి సహకారంతో తనపై నమ్మకాన్ని ఉంచినా ఈ అవకాశం కల్పించిన వారి నమ్మకాన్ని. నిలబెట్టుకుంటున్నానరూ. ముఖ్యంగా ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని పార్టీ గౌరవాన్ని నిలబెడతానన్నారు. వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో తమ ఆరాధ్య దైవాన్ని గెలిపించుకుంటామని అందుకు అధ్యక్షులుగా తాను శక్తికి మించి పని చేస్తానన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోండి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "స్వస్థ నారి - సశక్త పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా, చిత్తూరు మండలంలోని తుమ్మింద పాలెం గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని బీజేపీ సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆరోగ్య శిబిరాల్లో బీపీ, డయాబెటిస్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధులకు సంబంధించిన టెస్టులు నిర్వహిస్తున్నారని వివరించారు. అలాగే మహిళల్లో పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా ఉంటాయని అన్నారు.ప్రజలు ఇలాంటి శిబిరాలను తప్పక వినియోగించుకోవాలని కోరుతూ, శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఆయన సందర్శించారు. వైద్యులూ, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి మండల అధ్యక్షులు రఘుకుమార్, బీజేపీ నాయకులు రెడ్డి మస్తాన్, జనసేన ప్రతినిధి సోమశేఖర్, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఛలో మెడికల్ కాలేజ్ పోస్టర్ల ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేఖకిస్తూ శుక్రవారం వైఎస్సాఆర్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో మదనపల్లి మెడికల్ కాలేజ్ను విజయవంతం చేయాలని ఎస్వీయూ వైఎస్సాఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు వర్సిటీలో ఛలో మదనపల్లి మెడికల్ కాలేజ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు ముని, ప్రణదీప్, లిఖిత్, పవన్, సతీష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బావిలో పడి వ్యక్తి మృతి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో బొమ్మసముద్రంకు చెందిన రాజేష్ కుమార్ సుమారు 47 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి అదుపుతప్పి బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. వివరాల్లోకి వెళితే 16 -9 -2025 రాత్రి సుమారు 8.30గంటల ప్రాంతంలో రాజేష్ తన ద్విచక్ర వాహనంపై క్రాస్ రోడ్డు నుండి తన నివాసానికి మట్టి దారిలో వెళుతుండగా ప్రమాదవశాత్తు తంబిరెడ్డి పొలంలో అదుపుతప్పి మోటార్ సైకిల్ తో రాజేష్ పడిపోవడం జరిగింది. ఆ మరుసటి దినం గ్రామస్తులు బావిలో చెప్పులు తేలి ఆడుతుండగా గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన కు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే ఎస్సై రామ్మోహన్ సిబ్బందితో కలిసి బావిలో గాలించగా ద్విచక్ర వాహనాన్ని బయటకి తీశారు. బావి బురదలో ఇరుక్కున్న రాజేష్ ను పోలీస్ సిబ్బందితో బయటకు తీయగా రాజేష్ మృతి చెందాడనిఎస్సై తెలిపారు. రాజేష్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.



# గంగమ్మ హుండీ ఆదాయం రూ.37,98 లక్షలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**
శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు ద్వారా రూ.37,98,411 లక్షలు ఆదాయం లభించిందని పాలకమండలి చైర్మన్ ఎన్.మహేష్ యాదవ్ తెలిపారు. గురువారం శ్రీతాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో జరిగిన హుండీ లెక్కింపు గాలి గోపురం మఠం కార్యనిర్వాహణాధికారి వారి పర్యవేక్షణలో చేపట్టారు. ఆలయ హుండీ లెక్కింపులో ఆదాయం రూ.37,98,411 లక్షలు, బంగారం 20.860 మిల్లి గ్రాములు, వెండి 312.200 మిల్లీగ్రాములు ఆలయానికి లభించిందని, ఇది మొత్తం 90 రోజులకు ఉండి లెక్కింపులో వచ్చిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో నూతన పాలకమండలి సభ్యులు ఎం.గుణ, జి.భాగ్యవల్లి, బి సుబ్రహ్మణ్యం, రాజా రుద్ర కిషోర్, ఏ వరలక్ష్మి, పి విమల, టి చంద్రశేఖర్, ఎన్ శ్యామల, యు మధులత, ఈ లక్ష్మణరావు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, సేవా కుటుంబం, ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నట్లు ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఈవో ఏ జయకుమార్ తెలియజేశారు.

## టెక్నాలజీ పోటీల్లో రమాజ్యోతికి కాంస్యపతకం

**- డా.ఎన్.రమాజ్యోతికి వర్సిటీ అధికారులు అభినందనలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బ్రిక్స్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంపిటిషన్‌లో శ్రీపద్మావతి మహిళా వర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్‌పీఎంవీవీకి చెందిన అధ్యాపకురాలు డా.ఎన్.రమాజ్యోతి కాంస్యపతకం సాధించారు. సెప్టెంబర్ 16న బ్రెజిల్‌లో స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, డిజిటల్ టెక్నాలజీల ఆధారంగా వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఇందులో మహిళా వర్సిటీ నుంచి డా.ఎన్.రమాజ్యోతి పాల్గొని స్మార్ట్, హ్యూమన్, హ్యాపీ అండ్ రెసిలియెంట్ సిటీస్” అనే ప్రధాన థీమ్ చెందిన ఇన్నోవేషన్స్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. అర్బన్ సస్టైనబిలిటీ–అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ విభాగంలో ఆమె ఆవిష్కరణకు కాంస్య పతకం లభించింది. ఈ మేరకు గురువారం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి. ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని డాక్టర్ ఎన్.రమాజ్యోతి, ఎస్ఎస్ఐఐఈ–టిబిఐ బృందాన్ని అభినందించి సత్కరించారు. పర్యావరణహితమైన, పట్టణ ప్రగతికి అనుగుణమైన పరిష్కారాలను తీసుకు వచ్చే ఆవిష్కరణలకు ఇది గొప్ప గుర్తింపు అన్నారు.




## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి



ఆ పార్కింగ్ స్థలాల నుండి ఆర్టీసీ ద్వారా తిరుమలకు భక్తులకు రవాణా సౌకర్యం, భక్తుల భద్రత, సౌకర్యం కోసం సమగ్ర ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్లలో క్రమశిక్షణ, అత్యవసర వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పారు. అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయబడుతుందని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పరిస్థితిని గమనిస్తామని ఎస్పీ గారు వివరించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, టిటిడి మరియు ఇతర విభాగాలతో సమన్వయంగా పోలీసులు పనిచేస్తారని ఆయన స్పష్టం చేశారు. ప్రవేటు, సొంత వాహనాల్లో కంటే అర్టీసీ బస్సుల్లో భక్తులు తిరుమలకు రావాలని విజ్ఞప్తి. చేసారు. టీటీడీ మురళీకృష్ణ , మాట్లాడుతూ బ్రహ్మోత్సవల్లో 1,500 మంది విజిలెన్స్ సిబ్బంది బ్రహ్మోత్సవాల విధుల్లో పాల్గొంటున్నారని విజిలెన్స్ తో పాటు అనుబంధ విభాగాలైన ఆక్టోపస్, ఎస్డీ.ఆర్.ఎఫ్ బలగాలు నిరంతరం భక్తుల భద్రతను పర్యవేక్షిస్తారని, నిఘా వ్యవస్థలో ఎలాంటి లోపం లేకుండా పనిచేస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తుందని, తిరుమల తిరుపతిలో ఎక్కడెక్కడ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఉన్నాయి...వాటికి డైరెక్షన్ తెలియపరిచే వీడియో విడుదల చేస్తామన్నారు. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లోకి వచ్చే భక్తులు పాదరక్షలు, లగేజీ తీసుకురావద్దని మనవి చేసారు. స్వామివారి వాహనసేవపై చిల్లర నాణేలు విసరడం నిషేధమని భక్తులు టీటీడీ, పోలీసులు సూచనలు పాటించి.. బ్రహ్మోత్సవాలు సక్సెస్ కు సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవిమనోహర చారి శాంతిభద్రత, రామకృష్ణ తిరుమల, కులశేఖర్ మరియు పోలీస్ అధికారులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ముగిసిన పీజీ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ తొలివిడత ప్రక్రియ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పీజీసెట్–2025 రిజిస్ట్రేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. ఉన్నత విద్యామండలి నిర్లక్ష్య వైఖరితో కనీసం రాష్ట్ర వ్యాప్తంగా 32 వేల సీట్లుకు గాను కేవలం 11, 400మంది మాత్రమే పలు పీజీ కోర్సులకు ధరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో భాగంగా ఎస్వీయూ పరిధిలోని ప్రభుత్వ వర్సిటీలతో పాటు ప్రైవేటు పీజీ కళాశాలల్లో కనీసం 30శాతం సైతం రిజిస్ట్రేషన్లు కాకపోవడం విశేషం. దీంతో ఉన్నత విద్యామండలి సోమవారం నుంచి సీట్లు పొందిన విద్యార్థులకు ఆయా కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని విద్యార్థులకు మెసేజ్ లు పంపనుంది. మిగిలిన సీట్లకు వచ్చే వారంలో రెండవ విడత అడ్మిషన్ల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు నాగార్జున వర్సిటీ పీజీసెట్–2025 కన్వీనర్ రవి ఒక ప్రకటనలో తెలిపారు,

## రిసెప్షన్ విభాగంపై అదనపు ఈవో సమీక్ష



**తిరుమల, మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో రిసెప్షన్ విభాగంపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గదుల కేటాయింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే వీఐపీలకు వసతి సౌకర్యంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా రిసెప్షన్, ప్రోటోకాల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. విశ్రాంతి గృహాలను పరిశీలించి ఏవైనా మరమ్మతులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఆలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. అంతకు పూర్వం ఆయన అన్న ప్రసాద విభాగ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను కూడా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణ, రిసెప్షన్ డిప్యూటీ ఈవో భాస్కర్, వీజీవో సురేంద్ర, ఓఎస్డీ సత్రా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

## అరబిందో పరిశ్రమలో అగ్నిప్రమాదం



**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) లో ఉన్న అరవింద పరిశ్రమలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. పరిశ్రమలోని ప్రొడక్షన్ విభాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కార్మికులు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం సంభవించలేదని ప్రాథమిక సమాచారం. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు శ్రమించారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. పరిశ్రమలోని యంత్రాలు, ముడి సరుకులు పెద్ద ఎత్తున దగ్ధమయి నష్టం వాటిల్లిందని అంచనా. అగ్ని ప్రమాదంపై పరిశ్రమ యాజమాన్యం గోప్యంగా వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. ప్రమాదానికి గల కారణాలను, నష్టంతీవ్రతను నిర్ధారించేందుకు అధికారులు విచారణ చేపట్టారు. సమాచారం అందుకున్న నాయుడుపేట ఎస్ఐ ఆదిలక్ష్మి తమ సిబ్బందితో పరిశ్రమ వద్దకు చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను విచారిస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, కార్మికుల భద్రత విషయంలో అలసత్వం ప్రదర్శించారని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రమాదంజరిగినసమయంలో పరిశ్రమలో అగ్నిమాపక సదుపాయాలు సరిగ్గాలేవని, దీనివల్లే మంటలు వేగంగా వ్యాపించాయని కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పరిశ్రమయాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.తడ
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డితో మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ తాడేపల్లి వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, చిందేపల్లి మధుసూదనరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## దాతల సహకారంతో బస్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

**- సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణారెడ్డి**



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో ఎం.ఆర్.ఓ ఆఫీస్ ముందున్న మదనపల్లి రోడ్డు వైపు వెళ్లే ఖాళీ స్థలం నందు దాతల సహకారంతో బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని గురువారం సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణారెడ్డి తెలిపారు. గతంలో పశువుల ఆసుపత్రి ముందు బస్ షెల్టర్ ఉండేదని, రోడ్డు వెడల్పు చేసేటప్పుడు ఆ బస్సు షెల్టర్ తొలగించడం జరిగిందని. అందువలన ఎం ఆర్ ఓ ఆఫీస్ ముందు వైపు బస్ షెల్టర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోతాదుకు మించి యూరియా వాడితే భూసారం దెబ్బతింటుంది

**-జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** మోతాదుకు మించి యూరియా వాడితే భూసారం దెబ్బతింటుందని చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు. గురువారం పెద్దపంజాణి మన గ్రోమోర్ సెంటర్ లో యూరియా పంపిణీని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 మెట్రిక్ టన్నుల యూరియాను మండలంలోని ఆరు రైతు సేవ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల వద్ద పంపిణీ చేపట్టడం జరిగినన్నారు.ఆయన రైతులతో మాట్లాడుతూ యూరియా తగిన మోతాదులో వేయాలని, అవసరానికి మించి యూరియా వాడితే భూసారం దెబ్బతింటుందని రైతులకు తెలియజేశారు. రైతులకు తగినంత యూరియా సరఫరా ఉందని రైతులు ఆందోళన చెందకుండా సంయమనం పాటిస్తూ, అవసరం మేరకు యూరియా తీసుకోవలనని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఏడిఏ శివకుమార్, పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి హేమలత,సిబ్బంది పాల్గొన్నారు.

## నగరిలో భారతీయ జనతా పార్టీ సేవా పక్షోత్సవం

**నగరి, మేజర్‌న్యూస్:** మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు యం.నిషీధ రాజు ఆధ్వర్యంలో నగరి బస్టాండ్ అన్నదానం 200 మందికి చేశారు. ఈ సందర్భంగా యం. నిషీధ రాజు మాట్లాడుతూ సేవా పక్షోత్సవం కార్యక్రమం ద్వారా సెప్టెంబర్ 17 వ తేది భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు నుండి అక్టోబర్ 2 వతేది గాంధీజీ జయంతి వరకు జరిగే సేవా పక్షోత్సవాలో భాగంగా అన్నదానం, స్వచ్ఛ సేవా కార్యక్రమం లలో ప్రతి నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సౌందర్ పాండి పొన్నప్ప, రామన్, మనీవనాన్, రాజ దొరై, ధనుష్ కోటి, మహిళ మోర్చా నాయకులు కాంచన, మీరా, చంద్రకళ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్మశాన వాటికలో ఆక్రమణ తొలగించండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** లక్ష్మీపురం కొల్లగుంట గ్రామపంచాయతీ సంబంధించిన బొట్టు వారి పల్లి లెక్క ధాఖాలలో సర్వేనెంబర్ 284/2లో మూడు ఎకరాల 10 సెంట్లు విస్తీర్ణము గుంట పరుంబోకి యున్నది. అందులో కొంత భాగం లక్ష్మీపురం గ్రామస్తులు శ్మశానంగా వాడుకుని చున్నారు. సదరు కుంట పరంబోకిలో ఉత్తర భాగమున రైతులు అనాధీగా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం కొంతమంది గ్రామస్తులు దారికి అడ్డుపడగా మేము వెళ్లి కలెక్టర్‌కి ఆర్డిఓకి ఎమ్మార్వో గారికి సంప్రదించడమైనది, అర్జీ ఇవ్వడం జరిగినది. స్పందించిన ఎమ్మార్వో కార్వేటి నగరం వారు రైతులు రాకపోకలు సాగిచ్చుటకు ఎలాంటి అభ్యంతరం లేదని లిఖితపూర్వకంగా ఎండార్స్మెంట్ ఇచ్చినారు, మా అభ్యర్థన మేరకు దారికి మార్కు చేసి ఇచ్చినారు, ఇదివరకే అనేకమార్లు పంచాయతీ రాజ్ ద్వారా ద్వారా స్మశాన రోడ్డు వేయడం జరిగింది. అధికారులు ఎన్నిసార్లు నచ్చజెప్పినా దురుద్దేశంతో కొంతమంది గ్రామస్తులు అభ్యంతరం లేవనెత్తి రైతులు వారి పొలాలకు పోకుండా అడ్డుపడుతున్నారు. దారి వల్ల గ్రామస్తులకు ఎలాంటి నష్టం లేదు గ్రామస్తులు దారి అడ్డంగా గుంతలు తవ్వుతున్నారు. పంచాయతీ వారు వేసిన దారిని జెసిబి ద్వారా తవ్వి దారిని లేకుండా చేస్తున్నారు, మా పట్టా భూమిలలో రాతికూసాలు నాటుతున్నారు. రెవెన్యూ అధికారులు పోలీసు వారు వచ్చిన వారి పైన కూడా దౌర్జన్యం చేస్తున్నారు. ఈ కారణంగా రైతులు పంటలు వేసుకోక చేతికి వచ్చిన పంటలు అరువడి చేసుకోక ఎన్నో లక్షలు నష్టపోయినారు దయవుంచి సంబంధిత అధికారులు స్పందించి ఉన్నదారిని కల్పించవలసినదిగా కోరుచున్నాం. మాకు వేరే దారి లేక చాలా ఇబ్బంది పడుతున్నాం.



## ఆలతూరులో వైద్య శిబిరం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్వస్త్ నారిస సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కత్రిపల్లి పరిధిలో ఉన్న ఆలత్తూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో డాక్టర్ హేమ శ్రీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమం యొక్క మహిళలు, కిషోర్ బాలికలకు స్క్రీనింగ్, రక్త పోటు మధుమేహం క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం, రక్తహీనత పరీక్ష క్షయపరీక్ష సికిల్ సెల్ అనీమియా పరీక్ష గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు పిల్లల కుటీకా సౌకర్యం మహిళలు, కౌమార దశలో ఉన్న బాలికలకు రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారానికి సంబంధించిన సమాచారం, కౌన్సిలింగ్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ప్రత్యేక నమోదు ప్రసూతి, శిశు సంరక్షణ ఎన్సీపీ కార్డ్స్ ఆయుష్మాన్ వయో వందన కార్డు సికిల్ సెల్ కార్డు ఆబా ఐడి, గర్భవతులకు కిల్కారి కాల్స్, రిజిస్ట్రేషన్ నిర్వహించి వైద్య శిబిరానికి విచ్చేసినటువంటి ప్రజలకు, స్త్రీలకు ఆరోగ్య విద్య ఇవ్వడమైనది. నిశ్చయ ఐడి, చెక్ అప్, కౌన్సిలింగ్ , పరీక్షలు, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ లో బ్రెస్ట్, సర్వైకల్, ఓరల్ పరీక్షలు నిర్వహించడమైనది. మొదలగు మెరుగైన వైద్య పరీక్షలు అలాగే వైద్య సేవలు అందించి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం అయినది. అలాగే ఆయుర్వేదిక్ డాక్టర్ ఎస్ దీపిక మాట్లాడుతూ ఒక కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటారని అలాగే శక్తివంతమైన కుటుంబంగా గా మారి సమాజంలో మెరుగైన సేవలు అందిస్తారన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలియజేసి ఫుడ్ డెమోస్ట్రేషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు.



## మేడసాని మోహన్ చె భాగవతం అవగాహన కార్యక్రమం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** పాలసముద్రం మండలం, బలిజ కండ్రికలో ఎస్ ఆర్ కండ్రిగ గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పురాణ ఇతిహాసాలపై అవగాహన, మక్కువ పెంచడం కొరకు, శ్రీ మేడ సాని మోహన్ భాగవతంపై ప్రత్యేక అవగాహన, ప్రసంగ కార్యక్రమం ఏర్పాటు, అవధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగు పై మక్కువ కలిగి ఉన్న వివిధ భాషా ప్రావీణ్యులు అయిన విశ్రాంత ఉపాధ్యాయులు అవధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు అవధాన కార్యక్రమం పై మక్కువ పెరగడమే కాకుండా జ్ఞాపకశక్తి, ధారణ పద్ధతులు మెరుగై విద్యార్థులు చురుకుగా తయారవుతారు. అంతే కాకుండా పురాణ ఇతిహాసాలపై ఆసక్తిని పెంచే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడం విశేషం. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాల విషయాలలో జ్ఞానాన్ని సంపాదించి భావితరాలకు బాసటగా విద్యార్థులు తయారు కావడంలో ఇదొక ప్రక్రియ అని, నైతిక విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో అవసరమని పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొనగా కార్వేటి నగరం నుండి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ రామిశెట్టి రాజశేఖర్ మరియు గ్రామ దేవత శ్రీ బంగారమ్మ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ కొప్పేటి ప్రసాద్ రాయల్ పాల్గొన్నారు. వీరికి కార్యక్రమ నిర్వాహకులు దుస్సాలతో సన్మానించడం జరిగింది. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు ఈమె మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు అన్ని రంగాలలోనూ ప్రావీణ్యం గల విద్యార్థులు గా తీర్చిదిద్దడమే తమ ఉద్దేశం అని, అందులో భాగంగా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం సందర్భంగా గురువారం మండలంలోని ముత్తుకూరు గ్రామ పంచాయతీ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ మురళి తెలిపారు. ఈ సందర్భంగా ముత్తుకూరు గ్రామ పంచాయతీ ప్రజలకు షుగర్, బిపి, డెంగ్యూ, మలేరియా వ్యాధులపై రక్త పరీక్షలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధిపై కూడా స్క్రీనింగ్, అవగాహన కల్పించామన్నారు. పోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు మరియు అందరికీ ఆరోగ్య సలహాలు నివృత్తి సీజనల్ వ్యాధులు ,చర్మ వ్యాధులు గురించి వివరించి మాత్రలు, సిరప్స్ ఇవ్వడం జరిగిందన్నారు.వివరించారు. జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, ఏఎన్ఎం, ఎం.ఎల్. హెచ్ పీ,ఆశావర్కర్ పాల్గొన్నారు.





## డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 61 వవారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తొట్టంబేడు మండలం ఉపాధ్యక్షులు తేజ,దినేష్,గంధం శ్రీను, మనీ,నవీన్, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, రాజా, కత్తిమని, సుబ్రహ్మణ్యం, కన్నలీ చందు, వీర మహిళలు బత్తెమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కౌశలం సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** కౌశలం పథకం ద్వారా వర్క్ ఫ్రం హెూం నిరుద్యోగులు వారి విద్యార్హతలు తెలియజేస్తూ వారు ఏ ఏ పనుల పట్ల ఆసక్తి కలిగి ఉన్నారో సర్వే ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని రాయలపేట సచివాలయ ఉద్యోగులకు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్, సచివాలయ ఉద్యోగస్తులు సర్వే వివరాలను తెలియజేశారు.

## దళిత రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** జీడి నెల్లూరు ప్రాంతీయ కార్యాలయంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ బాబు హరిబాబు, ఉపాధ్యక్షులు సెంథిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కార్వేటి నగరం మండల ఇంచార్జ్ మురళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4 మండలాలకు ఒక్క మున్సిపాలిటీకి టిడిపి అధ్యక్షుల నియామకం

**కుప్పం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడపొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సహకారంతో కుప్పం నియోజకవర్గంలోని టిడిపి అధ్యక్షులను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఇందులో భాగంగా కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షులుగా కాణిపాకం వెంకటేష్, కుప్పం రూరల్ మండల అధ్యక్షులుగా రాజగోపాల్ ,గుడుపల్లి మండల అధ్యక్షులుగా సుబ్రమణ్యం,రామకుప్పం మండల అధ్యక్షులుగా వెంకటరమణ, శాంతిపురం మండల అధ్యక్షులుగా నందిగం ఉదయ్ కుమార్ లను నియమించారు. ఈ నియామకం పై టిడిపి కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.నూతన అధ్యక్షుల ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుకు భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్థానిక నేతలు పిలుపునిచ్చారు.విభిన్న గ్రామాల నుండి నాయకులు, అభిమానులు కొత్తగా నియమితులైన మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే దిశగా వీరు కృషి చేస్తారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.









## సమస్యలు పరిష్కరించకుంటే, ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ ఉద్యోగులు,కార్మికుల సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఏపీఎస్పీడీసీఎల్ ప్రధాన ముఖద్వారం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నాలో పెద్ద ఎత్తున ఉద్యోగులు,కార్మికులు పాల్గొని ఐక్యతా నినాదాలు చేశారు. జేఏసీ నాయకత్వం మాట్లాడుతూ.. మేనేజ్మెంట్ వారితో గత ప్రభుత్వంలో పిఆర్సి రివర్స్ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే.అదేవిధంగా డి ఏ లు అప్పటినుంచి పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిపైన కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారిని కలిసేందుకు పలుదపాలుగా ప్రయత్నించినా కూడా మేనేజ్మెంట్ సక్రమంగా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకోకపోవడం వల్ల సమస్యలు అన్ని అలానే ఉన్నాయని తెలిపారు. ఒక్క సమస్య కూడా పరిష్కారం కాకుండా మేనేజ్మెంట్ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.అనేకసార్లు సమావేశాలు జరిపి సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు సమర్పించినా ఇప్పటి వరకు ఒక్క సమస్యకూ కార్యరూపం దాల్చలేదని మండిపడ్డారు.విద్యుత్ సంస్థల మేనేజ్మెంట్లు తమ బాధ్యతలను విస్మరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను వారి వివరించారు. పెండింగ్లో ఉన్న డి.ఎ.లను వెంటనే విడుదల చేయాలని, 1999-2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అందరికీ హెల్త్ కార్డులు అందించాలన్నారు.అలాగే



కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు డైరెక్ట్ పేమెంట్‌తో పాటు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 2022లో ఆమో దించిన పిఆర్సి అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని, మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదేవిధంగా ఎనర్జీ అసిస్టెంట్లకు ఏపీఎస్సీ సర్వీస్ రూల్స్‌ను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఉద్యోగుల, కార్మికుల సమస్త ఉద్యమం. సమస్యల పరిష్కారం ఆలస్యం చేస్తే పరిస్థితులు మరింత తీవ్రమవుతాయి" అని రాష్ట్ర జేఏసీ నిర్ణయించిన పిలుపుమేరకు స్పందించాల్సి ఉంటుందని డిస్కం జేఏసీ చైర్మన్ వి.దేవేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-చైర్మన్ నాగరాజు,వైస్ చైర్మన్ బిఎల్.చలపతి,వైస్ చైర్మన్ ఐ.సుబ్రహ్మణ్యం,డిస్కం కన్వీనర్ మురళీధర్, తిరుపతి జిల్లా జేఏసీ చైర్మన్ వెలకటూరి గోపి, వైస్ చైర్మన్ జయమణి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున చంద్రశేఖర్, సుబ్బన్న ,వేణుగోపాల్, దామోదర్ రెడ్డి,యశ్వంత్, బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, త్యాగరాజు,భాస్కర్, మునస్వామి,బి.రమేష్, షణ్ముగం, మరియు కార్మిక నాయకులతో పాటు 200 మంది పైగా కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దస్తావేజు లేఖర్లు రెండు రోజులు పెన్ డౌన్

**- ఎస్ ఆర్ ఓ కు వినతి పత్రం సమర్పించిన దస్తావేజు లేఖరులు**

చంద్రగిరి, మేజర్‌న్యూస్: రిజిస్ట్రేషన్ శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన ఓవైపు ప్రజలు మరో వైపు దస్తావేజు లేఖర్లు స్టాంప్ వెండర్సు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం విధానంలో మార్పులు తీసుకురావాలని రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు రెండు రోజులపాటు పెన్‌డౌన్ చేస్తున్నారు. అందులో భాగంగా శుక్ర శనివారాల్లో పెన్డౌన్ చేస్తామంటూ చంద్రగిరి దస్తావేజు విలేకరులు స్థానిక ఎస్ఆర్ఓ కొండా రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సిస్టంలో ఆధార్ ఓటిపి పెట్టడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఓటిపి అడిగితే కొనుగోలుదారులుగాని విక్రయించేవారు గాని, బ్యాంకు అధికారులు కానీ సక్రంగా చెప్పడం లేదని దస్తావేజు లేఖర్లు తెలుపుతున్నారు. అలాగే కార్డ్ ఫ్రై 2.0లో పిడి చేసేటప్పుడు పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, పిడి చేసేటప్పుడు స్టాంపు నెంబర్ను ముందుగా నమోదు చేయవలసి వస్తుంది. అయితే పీడీ లో ఏదైనా పొరపాటు జరిగితే ఎడిట్ చేయాలంటే తిరిగి కొత్త స్టాంపును కొనాల్సిన పరిస్థితి వస్తోంది. ఇలా ఎన్నో సమస్యలతో ప్రజలు డాక్యుమెంట్ రైటర్లు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు తీసుకురావాలని డాక్యుమెంట్ రైటర్స్ అభ్యర్థిస్తూ పెన్డౌన్స్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ నాయకులు శిరీష రెడ్డి, గోపి, సుబ్రహ్మణ్యం నాయుడు, భాస్కర్, మల్లి, శేఖర్, కర్ణం శ్రీనివాసులు, వాసు పాల్గొన్నారు.



## చిత్తూరు పట్టణంలో ఆనందం వ్యక్తమవుతోంది

**- 6వ తరగతి బాలకుడు బి. గౌతమ్ గంభీర్ తన ప్రతిభ**
**- బంగారు పతకం, ఒక వెండి పతకం**

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా క్రీడా రంగంలో మరో గర్వకారణం నమోదైంది. స్థానిక రామ్ నగర్ కాలనీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న బాలకుడు బి. గౌతమ్ గంభీర్ తన ప్రతిభతో అంతర్జాతీయ వేదికపై మెరిశాడు. తెలంగాణలో ఘనంగా నిర్వహించిన అండర్-14 ఆసియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ టేక్వాండో ఛాంపియన్షిప్లో గౌతమ్ తన అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఒక బంగారు పతకం, ఒక వెండి పతకం సాధించి రాష్ట్రానికే కాకుండా దేశానికీ గౌరవాన్ని తీసుకువచ్చాడు. చిన్న వయసులోనే క్రీడలపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ, కఠిన సాధన గౌతమ్‌ను ఈ స్థాయికి చేర్చాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సాధారణ కుటుంబం నుండి వచ్చిన గౌతమ్ గంభీర్ విజయం మరింత విశేషమైంది. ఆయన తండ్రి సీఎం బాబు విద్యుత్ శాఖలో లైన్మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. సాధారణ వేతనంతో కుటుంబాన్ని నెట్టుకురావడంతో పాటు కొడుకు ప్రతిభ వెలుగులు నింపేందుకు అన్ని విధాలుగా ప్రోత్సహించడం గమనార్హం. తండ్రి కష్టాలు, తల్లి ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత గౌతమ్ విజయానికి కారణమని పలువురు అభిప్రాయపడ్డారు. గౌతమ్ సాధించిన ఈ గౌరవం పట్ల చిత్తూరు పట్టణంలో ఆనందం వ్యక్తమవుతోంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పాఠశాల సిబ్బంది, క్రీడాభిమానులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని అందరూ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్థానిక క్రీడా వర్గాలు మాట్లాడుతూ..., గౌతమ్ విజయం చిత్తూరు యువతకు ప్రేరణగా నిలుస్తుందని, పట్టుదల, కృషి ఉంటే ఏ కష్టాన్నైనా జయించవచ్చని ఆయన నిరూపించారని అభినందించారు. చిన్న వయసులోనే ఈ రీతిగా అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం గౌతమ్ భవిష్యత్తు క్రీడా ప్రయాణానికి శుభారంభమని పేర్కొన్నారు.చిత్తూరు జిల్లా నుండి ఇలాంటి ప్రతిభావంతులు ఎదగడం గర్వకారణమని, ప్రభుత్వమే కాకుండా స్థానిక సంస్థలు కూడా గౌతమ్ వంటి ప్రతిభావంతులకు ప్రోత్సాహం అందించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.





## శ్రీకాళహస్తి సమస్యలపై అసెంబ్లీలో ప్రసంగించిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి సుదీర్ఘంగా ప్రసంగించారు. యూరియా, టిడ్కో గృహాలు, శ్రీకాళహస్తి రూరల్, అర్బన్ రెవిన్యూ సమస్యలు పై ప్రసంగించారు. రెండవ దశాబ్దం నాటి గుడిమల్లం పరుశు రామేశ్వర స్వామి ఆలయ చరిత్రను తెలిపే పుస్తకాన్ని మంత్రి లోకేష్ కి బహుకరణ చేశారు. స్కిట్ కళాశాల పున ప్రారంభానికి సహకరించిన మంత్రి లోకేష్ కి శ్రీకాళహస్తి ప్రజలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ మహిళా సాధికార సదస్సుకు హాజరైన మహిళా ప్రతినిధులకు గౌరవ మర్యాదలపై బొజ్జలను నారా లోకేష్ మెచ్చుకున్నారు. అమరావతి శాసనసభ సమావేశాల్లో గురువారం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గం సమస్యలపై గళమెత్తారు. నియోజకవర్గంలో రైతులు యూరియా కావాలని వెళ్తే కాంప్లెక్స్ ఎరువులు కొనాలని వ్యాపారులు షరతులు పెడుతున్నారని సంబంధిత అధికారులతో వ్యాపారులపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. టిడ్కో గృహాలను జగనన్న కాలనీలకు అనుసంధానం చేస్తూ అసలు లబ్ధిదారులను పక్కనపెట్టి వైకాపా కార్యకర్తలకు ఇళ్లు పట్టాలు ఇచ్చి టిడ్కో గృహాలు లబ్ధిదారుల పొట్ట కొట్టారని దీనిపై సమగ్ర విచారణ జరిపించి లబ్ధిదారులకు ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రిని కోరారు. శ్రీకాళహస్తి రూరల్, అర్బన్లకు ఒకే రెవెన్యూ కార్యాలయం ఉందని అది శిథిలావస్థకు చేరుకుందని పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని రూరల్ మరియు అర్బన్లకు వేరువేరుగా రెవెన్యూ కార్యాలయాలను నిర్మించి ఎమ్మార్వోలను కేటాయించి రెవెన్యూ సమస్యలు నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించాలని అసెంబ్లీ సాక్షిగా విన్నవించారు. అనంతరం మంత్రి లోకేష్ ను ఆయన చాంబర్లో కలిసి రెండవ దశాబ్దం నాటి విశిష్టత కలిగిన గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి ఆలయ చరిత్రను తెలిపే పుస్తకాన్ని మంత్రి లోకేష్ కు బహూకరించి ఆలయ చరిత్రను రాష్ట్ర నలుమూలల తెలిసేలా ప్రచారం చేయడానికి సహకరించాలన్నారు. పేదలు ఇంజనీరింగ్ విద్యకు జీవం పోసే స్కిట్ కళాశాల పునః ప్రారంభానికి అన్ని విధాలా సహకరించిన మంత్రి లోకేష్ కు శ్రీకాళహస్తి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఛలో మెడికల్ కళాశాలను జయప్రదం చేయండి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడం దారుణమని, పేద విద్యార్థులకు, ప్రతిభల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్న నేపథ్యం వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఛలో మదనపల్లి మెడికల్ కళాశాల కార్యక్రమం చేపట్టామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరిస్తూ విద్యావ్యవస్థను సర్వనాసనం చేస్తోందని మండిపడ్డారు, ఇందుకు నిరసనగా శుక్రవారం మదనపల్లె మెడికల్ కళాశాల నందు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరు కావాలని సూచించారు.

## పోషణ మాసోత్సవాలపై అవగాహన

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** పోషణ మాస ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు పోషణ మాసోత్సవాలు జరుగుతున్నాయని ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. ఈ మాసోత్సవాల సందర్భంగా చౌడేపల్లి 3 అంగన్వాడి సెంటర్ నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల లో అనీమియా, లోప పోషణ నివారించవచ్చు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎర్ర రక్త కణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందువలన తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందన్నారు . చిన్న పిల్లలలో లోప పోషణ నివారించవచ్చు అని తెలిపారు. అనంతరం పోషక విలువలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ సుజాత, సూపర్వైజర్స్ సులోచన, రాధ, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## శక్తివంత కుటుంబ అభియాన్ ఆవిష్కరణ




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పీఈఎస్ ఆసుపత్రి గర్భిణీ అవుట్పే షెంట్ విభాగంలో స్వస్థ నారి శక్తివంత కుటుంబ అభియాన్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన జాతీయ కార్యక్రమానికి అనుసంధానంగా స్థానికంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య ఎన్.కె. మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణతోపాటు తల్లి-బిడ్డల సంక్షేమం పట్ల ఆసుపత్రి ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. ప్రసూతి, స్త్రీరోగశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్. ప్రదీప్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల సంరక్షణలో ఈ అభియాన్ ముఖ్యపాత్ర పోషిస్తుందని, రాబోయే కాలంలో చేపట్టబోయే సేవల వివరాలు తెలియజేశారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ చిత్రా నాగరాజ్ మహిళలు, పిల్లల ఆరోగ్యం సమాజం అభివృద్ధికి పునాదని గుర్తుచేశారు. అభియాన్ నోడల్ అధికారి డాక్టర్ అనిల్, ఎన్.ఎస్.ఎస్. కార్యక్రమ అధికారి మెల్విన్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించడంతో పాటు అవగాహన పత్రికలు పంపిణీ చేయడం జరిగింది. మహిళల ఆరోగ్యం, పోషణ, సర్వాంగీణ శ్రేయస్సు పై ప్రత్యేక దృష్టి సారించారు. స్వస్థ నారి శక్తివంత కుటుంబ అభియాన్ ఆవిష్కరణతో మహిళా సాధికారత, కుటుంబ బలోపేతం, ఆరోగ్య విద్యలో పీఈఎస్ ఆసుపత్రి కట్టుబాటు మరొక్కసారి ప్రతిబింబించబడింది.

## జిల్లాను పర్యాటక విభాగంలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా

### జిల్లా పర్యాటకశాఖ అధికారిగా నరేంద్ర కుమార్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** చిత్తూరు జిల్లా పర్యాటకశాఖ అధికారిగా నరేంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాను అన్ని విధాలుగా పర్యాటక విభాగంలో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. చిత్తూరు జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతే యువతకు ఉపాధి అవకాశాలు ఉంటుందన్నారు. తనకు ఉన్న అవగాహనతో చిత్తూరు జిల్లాను మరింతగా పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## ఎట్టకేలకు అడ్మిషన్లు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఉన్నత విద్యామండలి ఎట్టకేలకు డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీంతో తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, టీటీడీ కళాశాలలో గురువారం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. దీంతో నాలుగు నెలల పాటు వేచిచూసిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. తిరుపతి టీటీడీ డిగ్రీ కళాశాలలో గురువారం సుమారు 600మందికి పైగా అడ్మిషన్లు పొందారు. పద్మావతి డిగ్రీ కళాశాల, ఎసీఎస్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడి నెలకొంది. ఈనెల 22లోపు సీటుల కేటాయించిన విద్యార్థులు సంబంధిత కళాశాల్లో రిపోర్టు చేయాలని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సూచించాయి.

## కరువు భత్యం, మధ్యంతర భృతి ప్రకటించాలి: ఎస్టియు డిమాండ్



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** కరువు పత్యం మద్యంతర మృతి ప్రకటించాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఆధ్వర్యంలో మండలం లోని చౌడేపల్లి, పుదీపట్ల, పరికిదొన, కాటిపేరి, మర్రిమాకులపల్లి, మేకల చిన్న పల్లి, దాదేపల్లి తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ టి యు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి పెండింగ్ లో ఉన్న 4 డి ఏ లను మంజూరు చేయాలని,12 పి ఆర్ సి మిషన్కు చైర్ పర్సన్ ను నియమించాలని ఆలస్యమైతే మద్యంతర భృతి( ఐ ఆర్ ) 30 శాతం మంజూరు చేయాలని, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ఇవ్వవలసిన గ్రాట్యుటీ మంజూరు చేయాలని, సంపాదిత సెలవు కు ఇవ్వవలసిన నగదు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు లింగమూర్తి యాదవ్ మాట్లాడుతూ దసరా పండుగ కానుకగా పెండింగ్ లో ఉన్న డిఏలు మంజూరు చేయాలని అలా చేయని పక్షంలో అక్టోబర్ 7వ తేదీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో విజయవాడలో పెద్ద ఎత్తున అన్ని జిల్లాల నుండి ఉపాధ్యాయులు హాజరై ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలు చేసి సీనియర్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్ టి. రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, శంకర్ నాయక్ , నాగ మునికృష్ణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## "మన డబ్బులు- మన లెక్కలు" పై అవగాహన



**చంద్రగిరి, మేజర్న్యూస్:** చంద్రగిరి మండలం ఆరేపల్లె రంగంపేట గ్రామ మహిళా సమాఖ్య భవనము నందు పశు సంవర్ధక శాఖ మరియు దృఢ వెలు గు సమన్వయంతో "మన డబ్బులు - మన లెక్కలు" కార్యక్రమంలో భాగంగా స్వయం సహా యక సంఘము సభ్యులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఏ.రవి కుమార్ హాజరయ్యారు. పశు సమర్ధక శాఖలో గతంలో కంటే కూడా ఈ సంవత్సరం అత్యధిక జీవనో పాధికి సంబందించిన యూనిట్లు స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరయ్యాయని తెలియజేసారు. ఈ జీవనోపాధికి సంబందించిన డైరీ యూనిట్లు, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి యూనిట్లకు నిధులు విడు దల అయ్యాయని చెప్పారు. విడు దల అయిన నిధులను వారికి మంజూరైన ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం కావాల ని కోరారు. మంజూరైన నిధులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వారి వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ నిధులను జీవనోపాధి కార్యక్రమాలకే తప్ప వేరే ఇతర సొంత కార్యక్రమాలకు వినియోగించరా దని తెలియజేసారు. దీని వల్ల సంఘ సభ్యుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్తక శాఖాధికారి, మండల పశు సంవర్ధక శాఖాధికారి కే.వంశి, వెలుగు సంఘ మిత్ర సాహిరా భాను, వెటర్నరీ అసిస్టెంట్లు కాంచన, విశ్వేశ్వరయ్య లు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



## అపస్ మండల అధ్యక్షులుగా రవి





**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం శ్రీకాళహస్తి మండలం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అపస్ మండల అధ్యక్షులుగా పెన్నగడ్డం రవి, ఉపాధ్యక్షులుగా రమేష్ ప్రధాన కార్యదర్శిగా పైపూరు మల్లికార్జున్ కోశాధికారి సంతోష్ కుమార్ మహిళా కార్యదర్శి రాధికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్ధారణ శిబిరం

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు ఉన్నత పాఠశాల (ఉర్దూ) నందు గురువారం దివ్యాంగ పిల్లలకు ఏ ఎల్ ఐ ఎం సీ.ఓ డాక్టర్ల సహకారంతో సమగ్ర శిక్షాచిత్తూరు వారు మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా చిత్తూరు ఏ.పీ.సి మద్దిపట్ల వెంకటరమణ అర్హులైన దివ్యాంగ పిల్లలందరికీ ప్రభుత్వం అందించే సదుపాయాలు అందించబడునని తెలియజేశారు. మెడికల్ క్యాంపుకి హాజరైన వారందరూ అలింకో డాక్టర్ల సహకారంతో వైద్య నిర్ధారణ చేసుకోవాలని సూచించారు.ఈ క్యాంపు నందు 90 మంది పిల్లలు 90 మంది పేరెంట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పలమనేరు ఎంఈఓ 2 బాల సుందరం, సహిత విద్య సమన్వయకర్త జగ్గు మధు, ప్రధానోపాధ్యాయులు షాబ్జి,పలమనేరు నియోజకవర్గం లోని 5 మండలాల స్పెషల్ ఎడ్యుకేటర్లు లు ఐ ఈ ఆర్ పి ఎస్ భవిత సిబ్బంది పాల్గొన్నారు. హాజరైన దివ్యాంగ పిల్లలకు డాక్టర్లు వైద్య నిర్ధారణ చేశారు. రేపు పుంగనూరు నియోజకవర్గంలో వారికి జడ్పీహెచ్ఎస్ సదుం నందు మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించబడును. అని సహిత విద్య సమన్వయకర్త మధు తెలియజేశారు.

## ఎర్ర బ్యాడ్జీలతో నిరసన




**శ్రీకాళహస్తి రూరల్ మేజర్న్యూస్:** శుక్రవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో తీర్మాణించిన దాని ప్రకారం జిల్లాలో నెలకొన్న అపరిష్కృత సమస్యల పైన DPTO వైఖరికి నిరసనగా దశలవారి పోరాటం చేయాలని నిర్ణయించడంలో భాగంగా మొదటగా 18, 19 తేదీలలో మొదటి డ్యూటీ నుండి ఎర్ర బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించిన మేరకు మన డిపోలలో ఉన్న సభ్యులు,అన్ని స్థాయి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కార్యదర్శులు గ్యారేజ్ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఎర్రవారిపాలెం,మేజర్ న్యూస్:** తిరుపతి హరిప్రియ ఆసుపత్రి ఆధ్వర్యంలో బోడేవాండ్లపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా హరిప్రియ మెగా సూపర్ స్పెషాలిటీ డాక్టర్ ఆతిధ్య కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎర్రావారి పాలెం మండలం బోడేవాండ్లపల్లి, ఇతర ప్రాంతాల నుంచి పలు రకాల వ్యాధిగ్రస్తులకు 200 మందికి పైగా రక్త పరీక్షలు నిర్వహించి , వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజల ఆర్థిక స్తోమతలు అంతంత మాత్రంగా ఉండడం వల్ల తమ ఆరోగ్య పరిస్థితులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అక్కడక్కడ మారుమూల ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య రక్షణ కోసం ఎవరికి ఏ అవసరం వచ్చినా తమ హాస్పిటల్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ కళాశాల తీవ్ర సమస్యలు

– పట్టించుకోని ప్రిన్సిపల్‌ను తొలగించాలి
– ఆర్జెడీకి ఎస్ఎఫ్ఐ నేతలు వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో తీవ్ర సమస్యలు నెలకొన్నాయి. దీని ద్వారా విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యల పట్ల ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్ ను తొలగించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సాంకేతిక విద్య ఆర్జెడిని కలిసి వనితి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలో విచ్చలవిడిగా విద్యార్థుల నుంచి మెస్స్ బిల్లులు వసూలు చేయడమే కాకుండా కనీసం వారికి కడుపునిండా భోజనం అందటం లేదని మండిపడ్డారు. ఒక్కో విద్యార్థి నుంచి నెలకు రూ.3500లు వసూలు చేస్తున్నారని, విశ్వ విద్యాలయంలో ఇంత బిల్లులు రావడం లేదని తక్షణమే హాస్టల్ నిర్వహణ పై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ లో పరిశుభ్రత లేదని, వర్కర్స్ లేక వాష్ రూమ్స్, హాస్టల్ ను రోజువారీగా శుభ్రపర్చటం లేదని దీంతో అనారోగ్యం భారిన పడుతున్నారని ఆవేధనవ వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వహించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చినా ప్రిన్సిపాల్ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ వ్యక్తులకు లీజ్ ఇస్తూ విద్యార్థులు ఆడుకోడానికి వీలు లేకుండ చేస్తున్నారన్నారు. హాస్టల్ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని లేని పక్షంలో విద్యార్థులు రోడ్ల పైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. వినతి ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, వీరేష్, కళాశాల కమిటీ నాయకులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయండి

**చంద్రగిరి మేజర్ న్యూస్ :** చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ సమీపంలోని గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ ద్వారా గృహాలు కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. పలువురు భవన నిర్మాణ కార్మికుల లబ్ధిదారులతో కలిసి గురువారం చంద్రగిరి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య కు



వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పడక ముందు ఒక రైతు దగ్గర శానంబట్ల దగ్గర భవన నిర్మాణ కార్మికులు ఒక భూమి కొనుగోలు చేసుకోవడం జరిగిందన్నారు అక్కడ కార్మికులందరూ ఇంటి స్థలాలు నిర్మించుకొని, ఒక పదిమంది మోల్డింగ్ పోసుకోవడం జరిగిందన్నారు. కొంతమంది రేకుల షెడ్డు వేసుకోవడం, అక్కడ కాపురాలు ఉండడం జరిగిందని ఆయన వెల్లడించారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు జగనన్న ఇండ్ల పేరుతో ఆ భూమిని అంతా మేము స్వాధీనం చేసుకుంటున్నామని, మీకు ఇంటి స్థలాలు ఇస్తాం నష్టపరిహారం కట్టిస్తామని ప్రభుత్వ అధికారులు చెప్పారని ఆయన వెల్లడించారు. కానీ ఇంతవరకు భవన నిర్మాణ కార్మికులను ఆదుకోలేదని ఆయన వెల్లడించారు. వెంటనే అక్కడ ఇల్లు కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కే వై రాజా, విజయ శాన్ భాష, ధనమ్మ, బాబు, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల కోసం ఆటో కార్మికుల కడుపు కొట్టదండి

**పలమనేరు మేజర్ న్యూస్:** వ్యాపారస్తుల కోసం ఆటో కార్మికుల కడుపు కొట్టొద్దండని గురువారం పలమనేరు పట్టణంలోని పాత కదిరప్ప హాస్పిటల్ ఎదురుగా మున్సిపల్ పబ్లిక్ టాయిలెట్లు పక్కన ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆటో స్టాండ్ కార్మికులు వారి ఆవేదనను విలేకరులకుతెలియపరిచారు. వారు తెలిపిన వివరాల మేరకు... సుమారు 15 సంవత్సరాల నుండి అదే స్థలములో ఆటోలతో ప్రయాణికులను తోలుకొని కుటుంబాలుపోషించుకుంటున్నామని తెలిపారు. గతంలో ఆ స్థలం నందు మున్సిపల్ చెత్తను నిల్వ ఉంచేవారని వివరించారు. అక్కడ ఉన్న ఆటో వాళ్లంతా కలిసి సుమారు మూడు లక్షల రూపాయల వరకు ఖర్చుపెట్టి మట్టి, రాతి కట్టడాలను నిర్మించి 30 కుటుంబాల వారు జీవనోపాదులు చేసుకుంటున్నామన్నామని వివరించారు. సదరు స్థలానికి సంవత్సరానికి 2000 రూపాయలు మున్సిపాలిటీకి చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఆటోలు కొన్నామని వాటిని నడిపితేనే తమ బ్రతుకు కొనసాగుతుందని లేకపోతే కుటుంబాలు పస్తులు ఉండాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ



స్థలములో తమ ఆటోలు బదులు చికెన్ ,మటన్ షాపులు కోసం తమని ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. వ్యాపారుల కోసమైతే పట్టణములో అనేక ప్రాంతాల్లో స్థలాలు ఉన్నాయని అక్కడ వారు వ్యాపారం చేసుకొవడానికి అవకాశం కల్పించాలని కోరారు. తమకు ఆ స్థలం తప్ప వేరే మార్గం లేదని, మున్సిపల్ అధికారులు మంచి మనసుతో ఆటో కార్మికుల కడుపు కొట్టొద్దని మరోసారి 30 మంది ఆటో కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమం

**పలమనేరు మేజర్ న్యూస్:** చెన్నై బెంగళూరు జాతీయ రహదారి ప్రక్కన ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు జొరిగే మస్తాన్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నారా యణమ్మ, జిల్లా అధ్యక్షులు వెంకటరమణ విలేకరులతో మాటా ల్లడుతూ.... ప్రపంచ వెదురు దినోత్సవం పురస్కరించుకొని వెదురు పుట్టి ఇప్పటికి వంద సంవత్సరాలు అయిందన్నారు. వాటన్నిటిని ఒక చోట పెట్టి పూజలు చేపట్టారు.తట్టా, బుట్టలు, నిచ్చెనలు, చాటలు, అమ్ముకొని జీవించేవారమని తెలిపారు. తమను ఈ కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తమ కుటుంబాలు వీటిపైనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. అనంతరం వచ్చిన వారికి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మునుస్వామి, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, టౌన్ సెక్రెటరీ రామచంద్ర, జిల్లా మహిళా అధ్యక్షురాలు మీనా, మేదర సంఘం సభ్యులు జె వెంకటేశులు గౌరీ శంకర, విజయ, శివ, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత దిశగా పని చేయాలి

## సమన్వయంతో అభివృద్ధి సాధించాలి .. నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట, మేజర్ న్యూస్** మహిళా, ఎంపీపీలు, జడ్పీటీసీలు ఎంపీటీసీలు, సర్పంచులు మహిళా సాధికారత దిశగా పనిచేయడంతోపాటు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధి సాధించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు.నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడారు.మహిళా రిజర్వేషన్ కోటాలో గెలిచిన ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ లు తమ అధికారాలతో పాటు బాధ్యతలను సైతం తెలుసుకోవాలని సూచించారు. మహిళా ప్రజా ప్రతినిధులు పురుషులపై ఆధారపడకుండా పరిపాలన,విధి విధానాలపై ఇస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాలుగేళ్లు పూర్తి చేసుకున్న స్థానిక మహిళ ప్రజాప్రతినిధులు రానున్న ఏడాది కాలంలో ప్రజలకు మరింత చేరువయ్యేలా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని అధికారులు సహకారంతో ప్రణాళికా బద్ధంగా వాటిని పరిష్కరించి, ప్రజల మన్ననలు అందుకోవాలని తెలియజేశారు.

# అరబిందో కార్మికులకు భద్రతా చర్యలు చేపట్టాలి

## -మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.గురువారం నాయుడుపేట మండలంలోని మేనకూరు సెజ్ లో ఉన్న అరబిందో పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అరబిందో పరిశ్రమ వద్దకు చేరుకుని అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ లోని ప్లాంట్ హెడ్ సీతారాం, సుదర్శన్ రెడ్డి లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పరిశ్రమ ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించి కార్మికులకు ఉద్యోగస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓజీలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు,నాయుడుపేట సింగిల్ విండో అధ్యక్షులు గుడ్లూరు ప్రభాకర్ నాయుడు,కుందాం సింగిల్ విండో అధ్యక్షులు పురుషోత్తం రాజు, నాయుడుపేట మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్,నాయుడుపేట మండలం మహిళా అధ్యక్షురాలు నాసిన సంపూర్ణమ్మ,తెలుగు యువత నాయకులు గుడ్లూరు సుమంత్ నాయుడు ఉన్నారు.

# శాంతినగర్ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా తక్షణమే చర్యలు

## కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు. రెస్కో చైర్మన్ ప్రతాప్



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పనకే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు రెస్కో చైర్మన్ ప్రతాప్ తెలిపారు. కుప్పం పట్టణంలోని శాంతినగర్ ప్రాంత ప్రజల విద్యుత్ సౌకర్యార్థం కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఆశీస్సులతో రెస్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ట్రాన్స్ఫార్మర్‌ను రెస్కో అధ్యక్షులు ప్రతాప్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శాంతినగర్ ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా తక్షణమే చర్యలు తీసుకున్నామని, ఇకపై విద్యుత్ అంతరాయాలు లేకుండా ప్రజలకు నిరంతర సరఫరా ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడం రెస్కో ప్రధాన లక్ష్యమని, ప్రతి ఇంటికి సౌకర్యవంతమైన విద్యుత్ అందించేందుకు ప్రాధాన్యతనిస్తామన్నారు. కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు అనసూయ, ఆర్ముగం, శివ, తులసీనాథ్, ముఖ్య మంత్రి పిఎ మనోహర్, వాల్మీకి కుల కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఏఎంసి మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, సహ ఇన్చార్జి తిరుమగళ్, యూనిట్ ఇన్చార్జీలు డీకేపల్లి మణి, నబి, సహ ఇన్చార్జి వేలు, కౌన్సిలర్ జిమ్ దాము, డీకేపల్లి మాజీ వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అర్బన్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ఘనసన్మానం



**కుప్పం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కుప్పం అర్బన్ అధ్యక్షుడిగా కాణిపాకం వెంకటేశ్ యమితులయ్యారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ దాము ఆయనను కలిసి ఘనం గా శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నియామకం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.నూతనంగా నియమించబడిన కుప్పం అర్బన్ పార్టీ అధ్యక్షులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసారు.

# రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత



గుడిపాల మేజర్ న్యూస్. మండల కేంద్రంలో బొమ్మసముద్రం గ్రామ పరిధిలో ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంతో బావిలో జారిపడి మృతి చెందిన , శోకసముద్రంలో ఉన్న రాజేష్ కుమార్ కుటుంబాన్ని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సోదరుడు గురజాల జీవన్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ర్యక్రమంలోగురజాల జీవనతోపాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# రొంపిచెర్లలో వెలుగుచూసిన మెలియోయిడోసిస్



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చెంచంరెడ్డి గారిపల్లి పంచాయతీ,మురేవాండ్లపల్లిలో నివాసముంటున్న పి.నరసింహులు (39) విలేజ్ హార్టీకల్చర్ సెక్రటరీ గా బండకిందపల్లి సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయనకు గత నెల ఆగస్టులో విపరీతమైన కడుపు నొప్పితో పీలేరు, తిరుపతి ప్రైవేట్ ఆసుపత్రుల లో పరీక్షలు,సి.టి స్కాన్ తీసుకొనగా అందులో స్ప్లీన్ యాప్సిస్ ఉందని తెలియడంతో మెరుగైన చికిత్స కోసం వేలూరు సి. ఎం.సి హాస్పిటల్ లో చికిత్స చేయగా అతనికి " లిమెలియోయిడోసిస్ " అని నిర్ధారణ చేయడం జరిగిందని ఈ వ్యాధి వానాకాలంలో బురద నీటిలో, బురద మట్టిలో, ఎక్కువగా చెట్లు మధ్యలో పనులు చేసే వారికి చొప్పులు లేకుండా, లేదా కాళ్ళకు, చేతులకు గాయాలున్నపుడు ఈ వ్యాధి కారక క్రిములు ఆ గాయాల ద్వారా శరీరంలోనికి ప్రవేశించి వ్యాధికి కారణం అవుతాయని ఈ వ్యాధి అరుదుగా వస్తుందని డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు.ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలియజేశామని డాక్టర్ తెలిపారు. అదేవిధంగా ఆ గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఆరోగ్య సిబ్బందితో సర్వే నిర్వహించామని తెలిపారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి వెంటనే రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ను ఆ గ్రామంలో ఆ వ్యాధి వున్న వ్యక్తి ఇంటికి పంపి చుట్టుపక్కల వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు రక్త నమూనాలు సేకరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అతనితో కలసి పనిచేసిన వారికి కూడా పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ అమ్మాణ్ణి, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి,హెల్త్ సూపర్వైసర్ పంకజ, పంచాయతీ సెక్రటరీ, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం, ఆశ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ జన్మదిన వేడుకలు



**తిరుపతి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తిరుపతి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ జన్మదిన వేడుకలు గురువారం తిరుపతి నగరంలో ఘనంగా జరిగాయి. ఆమె జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టిడిపి మహిళ నేతలు, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో ఆమె ఇంటి వద్దకు చేరుకుని ఆమె సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడున్న వారందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ మాట్లాడుతూ భవిష్యత్తులో బ్యాంకు శాంతమ్మ మరెన్నో పదవులు అలంకరించాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. తిరుపతి నగరంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు ఆమెకు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర బీసీ సెల్ అధ్యక్షులు మేలుకుర్తి విశ్వనాథం, మహిళ నేతలు రేవతి, సూర్య కుమారి, అనిత, హేమ, లక్ష్మి, మల్లికా, జాహ్నవి, లత, తరుణ్, మంజుల పాల్గొన్నారు.



## మహిళలు ఆరోగ్యం కోసమే స్వస్థనారి స్వశక్తి ప్రత్యేక వైద్య శిబిరాలు

**కన్నవరం ఉచిత వైద్య శిబిరంలో దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్**

**సత్యవేడు మేజర్ న్యూస్:** మహిళలు ఆరోగ్యం కోసమే స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ పేరుతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ చెప్పారు.ఇందులో భాగంగా గురువారం కన్నవరం గ్రామంలో దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉచిత వైద్య శిబిరంలో కొన్ని వ్యాధులకు వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు.ప్రధానంగా మహిళలు ఆరోగ్యకరంగా ఉండాలన్న ఉద్దేశంతో స్వస్థనారి స్వశక్తి పేరుతో వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టామన్నారు. తదనంతరం ఉచిత వైద్య శిబిరానికి 110 మంది రోగులు పాల్గొన్నారు.వీరందరికీ దాసుకుప్పం పిహెచ్సి వైద్యులు హర్షవర్ధన్ పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ క్రమంలో వైద్య సిబ్బంది హిమోగ్లోబిన్,షుగర్,బిపి వంటి పరీక్షలు నిర్వహించారు. దీంతోపాటు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్,నోటి క్యాన్సర్ లక్షణాలు,నివారణ తదితర అంశాలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారంపై సంబంధిత సూపర్వైజర్ చెంచులక్ష్మి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సూపర్వైజర్ మురళి, ఏఎన్ఎంలు సరస్వతి,ఇంద్రాణి,అంగన్వాడీ కార్యకర్తలు మంజుల,సులోచన, పలువురు ఎంఎల్ హెచ్పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తడలో ఓ మోస్తారు వర్షం

**తడ మేజర్ న్యూస్:** మండలంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు ఓ మోస్తారు వర్షం కురిసింది కొద్ది రోజులుగా తడ లో అప్పుడప్పుడు చిన్నపాటి వర్షాలు వస్తుండడంతో ప్రజలు రైతులు నిరుత్సాహపడ్డారు కానీ గురువారం కురిసిన వర్షానికి రైతులకు కొంత ఊరట లభించిందని ఆనంద వ్యక్తం చేశారు అదేవిధంగా అక్కడక్కడ ఉరుములు మెరుపులు తో కూడిన వర్షం కురిసినట్లు స్థానికులు తెలిపారు లోతట్ట ప్రాంతాలు లో కొంచెం నీరు చేరగా రైతులు ఆనందంగా వ్యక్తం చేశారు.

### తిరుపతి మంగళం అడవుల్లో

# 6 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### - ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా కరకంబాడి రోడ్డు లోని మంగళం అటవీ ప్రాంతంలో 6ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ టి. విష్ణు వర్ధన్ కుమార్, మామండూరు నుంచి కరకంబాడీ ఆటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. గురు వారం తెల్లవారుజామున మంగళం సమీపంలోని గ్రాండ్ వరల్డ్ వెనుక వైపు కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. దీంతో టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేసింది. అయితే వారు తప్పించు కుని పారిపోసాగారు. అయితే వారిని వెంబడించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇద్దరిని పట్టుకో గలిగారు. వారి నుంచి 6 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వీ శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ విచారించగా, ఎస్ ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమం జనం జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు:** శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకోసం ఆలయంలో విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.నవరాత్రి ఉత్సవాలకు సెప్టెంబరు 22న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవ కలశ స్థాపన, వాస్తుపూజ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 23న శ్రీ కామాక్షి దేవి, సెప్టెంబరు 24న శ్రీ ఆదిపరాశక్తి, సెప్టెంబరు 25న మావడి సేవ అలంకారం, సెప్టెంబరు 26న శ్రీ గాయత్రి అలంకారం, సెప్టెంబరు 27న బాల త్రిపుర సుందరి, సెప్టెంబరు 28న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, సెప్టెంబరు 29న శ్రీఅన్నపూర్ణాదేవి, సెప్టెంబరు 30న శ్రీ మహిషాసురమర్థిని, అక్టోబరు 1న శ్రీ సరస్వతి దేవి, అక్టోబరు 2న శ్రీ శివపార్వతుల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 2న చివరిరోజు శ్రీ అభయహస్త ఆంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, దేవి భాగవతంపై పురాణ ప్రవచనం, లలితసహస్రనామ పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## స్వయం సహాయక సంఘాలకు "మన డబ్బులు- మన లెక్కలు" పై అవగాహన సదస్సు

**చంద్రగిరి మేజర్న్యూస్:** బస్సు సమర్ధక శాఖ దృఢ వెలుగు సమన్వయంతో స్వయం సహాయక సంఘాల వారికి మన డబ్బులు మన లెక్కలు అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. చంద్రగిరి మండలం ఆరేపల్లె రంగంపేట గ్రామ మహిళా సమాఖ్య భవనము నందు పశు సంవర్ధక శాఖ మరియు దృఢ వెలుగు సమన్వయంతో "మన డబ్బులు - మన లెక్కలు" స్వయం సహాయక సంఘము సభ్యులకు అవగాహన కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఏ.రవి కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం అత్యధిక జీవనోపాధికి సంబందించిన యూనిట్లు స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరయ్యాయని తెలియజేశారు. ఈ జీవనోపాధికి సంబందించిన డైరీ యూనిట్లు, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి యూనిట్లను మంజూరు చేశామని తెలిపారు. ఈ యూనిట్లకు సంబంధించిన నిధులను మంజూరు చేశామని పేర్కొన్నారు. మంజూరు చేసిన నిధులతో యూనిట్లను ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల వారు ఆర్ధికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి విడుదలైన నిధులను సభ్యుల ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.ఈ విధులను జీవనోపాధి కార్యక్రమాలకే తప్ప సొంత కార్యక్రమాలకు వినియోగించరాదని తెలియజేసారు. దీని వల్ల సంఘ సభ్యుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్తక శాఖాధికారి, మండల పశు సంవర్ధక శాఖాధికారి కే.వంశి, వెలుగు సంఘ మిత్ర సాహిరా భాను, వెటర్నరీ అసిస్టెంట్లు , విశ్వేశ్వరయ్య లు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.





### ప్రేమ్ కుమార్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు,

# ప్రతి కార్యకర్త హృదయంలో నిలిచే చిరస్థాయి స్ఫూర్తి

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం రాజకీయాలలో ఒక మరుపురాని,చెరగలేని పేరు మల్లానూరు ప్రేమ్ కుమార్ అని కుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఆయన చేసిన సేవలు ఒక గొప్ప రాజకీయ నాయకుడుగానే కాకుండా ప్రతి కార్యకర్త హృదయంలో నిలిచే చిరస్థాయి స్ఫూర్తి అని ఆయన అభిమానులు పేర్కొన్నారు. ప్రతిపక్షంలో పార్టీ ఉన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా,నిబద్ధతతో, నిజాయితీతో, అహర్నిశలు శ్రమించి తెలుగుదేశం పార్టీకి బలమైన పునాదులు వేశారు అన్నారు.మల్లానూరు ప్రేమ్ కుమార్ అంటే ఆపోజిట్ పార్టీలకు గుండెల్లో వణుకు పుట్టించే సత్తా ఉన్న వ్యక్తి అని,ఆయన మాటలు తుపాకీలో నుంచి వచ్చే బుల్లెట్ కన్నా బలమైనవి అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఆయన చేసిన త్యాగం, కృషి, నాయకత్వం మండలంలోని ప్రతి కార్యకర్త హృదయాలలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.
ప్రేమ్ కుమార్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు మాత్రమే కాదు,ప్రతి కార్యకర్త హృదయంలో నిలిచే చిరస్థాయి స్ఫూర్తి అన్నారు.పార్టీ అధిస్థానం అతను పార్టీకి చేసిన సేవలను, పోరాటాలను గుర్తించి ముఖ్యమంత్రి తన పై నమ్మకం ఉంచి పరిశ్రమల అభివృద్ధి సంస్థల డైరెక్టర్ గా ఇవ్వడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా కుప్పం రూరల్ మండల అధ్యక్షుడుగా నియమితులైన రాజగోపాల్ వారు శుభాకాంక్షలు తెలిపారు.





## ఏమి సహదేవ అన్నా బాగున్నావా... ఆప్యాయంగా పలకరించిన మాజీ సీఎం జగన్

**- మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలసిన సహదేవ రెడ్డి.**



ఎర్రావారి పాలెం, మేజర్‌న్యూస్: ఏం సహదేవ అన్నా బాగున్నావా అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సామకోటి సహదేవరెడ్డి ని పలకరించారు. తాడేపల్లి పార్టీ కార్యాలయం లో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ క్రమంలో మాజీ సీఎం ఆప్యాయం గా పలకరించడంతో ఒక్కసారిగా అందరూ తమ వైపు చూశారు. అనంతరం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## డిజిటల్ మారథాన్లో పాల్గొని బహుమతులు పొందండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** వికసిత్ భారత్ లక్ష్యాలను నేటి యువత ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర యువ సంకల్ప 2కే25 అంబాసిడర్ డిజిటల మారథాన్ భాగస్వాములై బహుమతులు పొందాలని సెట్విన్ సీఈవో డాక్టర్ పి.యశ్వంత్ ఒక ప్రకటనలో కోరారు. ఇందులో భాగంగా ఈనెల 30వ తేదీలోపు వికసిత్ భారత్ లక్ష్యాలను ప్రతిబింబించే అంశాలైన కుటుంబ బాంధవ్యాలు, సామాజిక బాధ్యత, ఆరోగ్యకరమైన జీవనం, బాధ్యతాయుత డిజిటల్ ఆవిష్కరణలు వంటి విషయాలతో ముడిపడిన రెండు నిమిషాల నిడివి గల లఘు చిత్రాలను రూపొందించాల్సి ఉంటుందని తెలిపారు. వీటిని సామాజిక మాధ్యమాలలో అధికారిక హ్యాష్ ట్యాగ్‌తో %www.andrayu-vasankalpam.com%.....లో పోస్ట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఉత్తమ విలువలతో కూడిన లఘు చిత్రాల విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ లక్ష రూపాయలు, రూ.75 వేలు, రూ.50 వేలు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాక మొదటి తొమ్మిది మందికి ఆంధ్రా యువ సంకల్ప 2025 అంబాసిడర్ గుర్తింపు ధ్రువపత్రాలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీకాళహస్తీశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా జనసేన పార్టీ నేత కొట్టే సాయి నియామకం.



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి జనసైనికుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా నియమితులు కావడం జరిగింది.

## అనుమతులు లేని భవన నిర్మాణాల తొలగింపు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పూలవాని గుంటలో అనధికారికంగా నిర్మిస్తున్న మూడవ అంతస్తును తొలగించారని డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఖాన్ మాట్లాడుతూ నగరంలో పూలవానిగుంట వద్ద అనుమతులు లేకుండా మూడవ అంతస్తు నిర్మిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం అనుమతులు లేని మూడవ అంతస్తును పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగించారని తెలిపారు. నగరంలో అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీసీపీ వెంట ఏసిపి మూర్తి, టిపిఓ వంశీ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## మాతృ శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద ట్రస్ట్‌లో ఈఓ తనిఖీలు

**తిరుమల మేజర్ న్యూస్:** శ్రీవారి భక్తులు అత్యధిక స్థాయిలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు విరాళాలు అందజేస్తూ వస్తున్నారని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. మాతృ శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద ట్రస్ట్ లో ఈవో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల ఈవో సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు టీటీడీ వద్ద నుంచి గ్రాంట్ విడుదల చేస్తూ వచ్చామని, . 2020 తరువాత కార్పస్ ఫండ్ ద్వారా నిర్వహణ చేపడుతూ వస్తున్నామని అన్నారు. 2023-24 ఏడాదిలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ. 1854 కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ ఉండేదని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2127 కోట్ల రూపాయలకు కార్పస్ ఫండ్ పెరిగింది. ఇప్పటి వరకు రూ. 2263 కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ ఉందని అన్నారు. 2023-24 లో 221 కోట్లు, 2024-2025 లో 270 కోట్లు, ఈ ఏడాది మొదటి ఐదు నెలలలో 150 కోట్లకు పైగా భక్తులు ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు విరాళంగా అందించారని చెప్పారు. రోజుకు 2 లక్షల మందికి అన్నప్రసాదం వితరణ చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదం వితరణను ఏడాదికి అయ్యే ఖర్చు రూ. 150 కోట్లని తెలిపారు. కోటి రూపాయలకు పైగా విరాళాలు సైతం పెరుగుతూ వస్తున్నాయన్నారు. 2023-24 లో 14 మంది, 2024-25 లో 25 మంది, ఈ ఐదు నెలల్లో 14 మంది కోటి రూపాయలకు పైబడి విరాళాలు అందజేశారు. మంచి క్వాలిటీ కలిగిన అన్నప్రసాదం అందిస్తున్నారనే నమ్మకంతో భారీగా ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు విరాళాలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. భక్తుల ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి అన్నప్రసాదం కేంద్రంలో తనిఖీలు చేపట్టామన్నారు. అన్నప్రసాదంపై భక్తులు అందరూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.





## ధ్యానతో విశ్వవ్యాప్తి శాంతి నెలకొలుపుదాం

**-ప్రపంచ శాంతి కోసం ప్రకృతిని కాపాడుదాం**
**- పలువురు పిరమిడ్ మాస్టార్లు, ధ్యానులు పిలుపు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** యావత్ మానవుల ధ్యానం చేస్తే ఆ ధ్యాన శక్తి తరంగాలు విశ్వవ్యాప్తంగా విస్తరించి శాంతిని నెలకొలుపుతాయని, ఇందులో యావత్ జనావళి ధ్యాన మార్గంతో విశ్వశాంతికి తోడ్పడాలని పలువురు పిరమిడ్ మాస్టార్లు, ధ్యాన గురువులు పిలుపు నిచ్చారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పీఎంసీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో చేపట్టిన ధ్యాన మహాయజ్ఞం గురువారంతో మూడవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ఉదయం ధ్యాన సాధన చేపట్టారు. అనంతరం 6 నుంచి 9 గంటల వరకు పిరమిడ్ ఆస్థాన విద్యాంసులు వయోలిన్ గణేష్ బృందం ప్రదర్శించిన సామూహిక అఖండ సంగీత నాద ధ్యానం ఆకట్టుకుంది. అనంతరం ధ్యాన మహాయజ్ఞంలో పాల్గొని పిరమిడ్ సీనియర్ మాస్టర్ శివప్రసాద్, పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షుడు కంచి రఘురామ్, సీబీఐ మాజీ డైరెక్టర్ కార్తికేయన్, ధ్యాన మహాయజ్ఞం కమిటీ వైస్ చైర్మ్ కార్తికేయన్, చైర్మన్ బ్రహ్మర్షి జక్కా రాఘవరావు ఉపన్యసించారు. ధ్యానం ప్రతి మనిషి మనసును శుద్ధి చేసి ఆత్మ స్థైర్యం, ఆధ్యాత్మికతను కలుగజేసి సద్గుణ జీవితాన్ని అందిస్తుందన్నారు. నేడు ప్రపంచంలో అశాంతి, యుద్ధాలు, ప్రకృతి వైపరిత్యాలు నెలకొంటున్నాయని తెలిపారు. మన స్వార్థం కోసం ప్రకృతిని ధ్వంసం చేస్తే మనను ధ్వంసం చేస్తుందని, ఈ నేపథ్యంలోధ్యానంతో విశ్వశాంతి కోసం, ప్రకృతి పరిరక్షణ కోసం ధ్యానం ఒక్కటే మార్గమని, సామూహిక ధ్యానంతో విశ్వశాంతిని నెలకొల్పేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ధ్యానం వ్యాప్తికై బ్రహ్మర్షి పత్రీజీ అందించిన సేవలు మానవాళికి చక్కటి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన ప్రచారానికి విశేష సేవలు అందించిన బ్రహ్మర్షి జక్కా రాఘవరావు, బ్రహ్మ విద్వరిష్ట జక్కా పద్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ హన్మంతరాజు, ఎండీ ఆనంద్కుమార్, డైరెక్టర్ సంగీతబాబు, పలువురు ధ్యాన గురువులు, పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.